
# ప్రజా తపన

prajathapana.com

*News that matters*

మనసును నిరోధించి, ఏకాగ్రం చేయడమే విద్యాభ్యాసానికి పరమ గమ్యం కానీ విషయ సేకరణ కాదు.

స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 4 గురువారం 09 ఫిబ్రవరి 2023 ఎం. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ప్రపంచ దేశాల చూపులన్నీ భారత్‌వైపే

## రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:**

భారతదేశం ప్రబల ఆర్థిక కేంద్రంగా ఎదగిందని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. అన్నిరంగాల్లో ఉజ్వలంగా ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సబలో మోడీ మాట్లాడారు. ఎన్నికలే జీవితం కాదని..140 కోట్ల ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమన్నారు. కొవిడ్ ను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొందని చెప్పారు. చాలా దేశాలను నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వేధిస్తున్నాయని ఇలాంటి సమయం లోనూ మనం ప్రపంచలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగామని అన్నారు. ఇవాళ జీ20 సదస్సును నిర్వహించే స్థాయికి ఎదిగామని ..ఇది కొందరికి కంటగింపు కావొచ్చు కానీ తనకైతే గర్వంగా ఉందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఈరోజు భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. మొబైల్ల తయారీలో దేశం రెండో స్థానంలో ఉందని... డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్య పోయాయని చెప్పారు. ఇంధన వినియోగంలో దేశం మూడో స్థానంలో ఉందన్నారు. కామన్ వెల్త్ క్రీడల్లో మన ఆడపిల్లలు అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. స్టార్టప్‌లలో మనం మూడో ప్లేసులో ఉన్నామన్నారు. ప్రతిరంగంలో భారత్ చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఇవన్నీ చూసిన కొందరు నిరాశవాదులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఏం చేశామో ప్రజలకు తెలుసని మోడీ అన్నారు. జీవితం అంటేనే సవాళ్లమయం.. ఆ సవాళ్లకంటే 140 కోట్ల దేశజనాభనే ముఖ్యం. అనేక దేశాల్లో ధరలు ఆకాశాన్నంటాయి.. నిరుద్యోగం పెరిగిపోయింది. పొరుగుదేశాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. ఇలాంటి సమయంలో భారత్ మాత్రం గర్వంగా నిలబడిందన్నారు. ఇది ఎవరు భరించలేకపోతున్నారో అర్థం చేసుకోండి.. సంపూర్ణ మెజార్టీతో కూడిన నిర్ణయాత్మక ప్రభుత్వం ఉందన్నారు. ప్రపంచ దేశాలు భారత్‌ను నమ్మకంతో చూస్తున్నాయి. భారత్ సామర్థ్యం పెరుగుతుండటమే కారణం.. భారత్‌లో స్థిరత్వం ఉంది. స్థిరమైన ప్రభుత్వం ఉంది. దేశానికి కాలానుగుణంగా ఏంకావాలో అది అందిస్తున్నాం. కరోనా సమయంలో మేడిన్

(మిగతా 2లో)



## మోహన్ భగవత్ కు సెక్యూరిటీ పెంపు

**ముంబై :**

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఫిబ్రవరి 10న బీహార్‌లోని భాగల్‌పూర్ పర్యటనకు ముందు ఐఎస్ఐ, నక్సలైట్లు, ఛాందసవాదుల నుంచి బెదిరింపులు వచ్చినట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం

(మిగతా 2లో)



## మోడీ జాకెట్ స్పెషల్ ఏంటో తెలుసా

**న్యూఢిల్లీ:**

వాతావరణ మార్పులపై పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడూ ముందుంటారు. ఆయన 2019లో మహాబలిపురంలోని ఒక బీచ్‌లో చెత్తను ఏరిపారేస్తూ కనిపించారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో ప్రత్యేకమైన నీలిరంగు జాకెట్‌లో కనిపించారు. ఆయన పార్లమెంట్‌లో ధరించిన నీలిరంగు జాకెట్ ప్రత్యేకమైనది ఎందుకంటే అది రీసైకిల్ చేయబడిన పెట్ బాటిళ్లతో తయారు చేయబడింది

(మిగతా 2లో)





## ఏపి కేబినెట్ కీలక నిర్ణయాలు



**విజయవాడ :**

అమరావతిలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద న్యూ ఎనర్జీ పార్కు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టులో మొదటి విడతలో రూ.55 వేల కోట్లు, రెండో విడతలో రూ.55వేల కోట్లు పెట్టుబడులు రానున్నట్టు క్యాబినెట్ అభిప్రాయపడింది. మొత్తంగా రూ.1,10,000 కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి రానుందని వివరించింది. ఈ పార్క్‌లో ఫేజ్ వన్‌లో 30 వేల మందికి, రెండో ఫేజ్‌లో 31వేల మందికి ఉద్యోగాలు రానున్నట్టు అంచనా వేసింది న్యూ ఎనర్జీ పార్క్‌తోపాటు కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో విండ్ అండ్ సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 1000 మెగావాట్ల విండ్, 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లను ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. దీనికి క్యాబినెట్ ఆమోదం లభించింది. నాలుగు విడతల్లో మొత్తంగా రూ.10,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 2 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. వంద మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు కెబినెట్ అంగీకరించింది. కొత్త పాలసీలో భాగంగా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 3940 కోట్ల రుణం తీసుకునేందుకు అనుమతి తెలిపింది. 9.75 శాతం వడ్డీతో రూ. 3940 కోట్ల రుణం తీసుకోనున్నారు. నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి బ్యారేజీగా పేరు మార్చేందుకు కెబినెట్

(మిగతా 2లో)

# ప్రపంచ దేశాల చూపులన్నీ భారత్‌వైపే

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా వ్యాక్సిన్ తయారు చేసి.. కోట్లాది మందికి ఉచితంగా టీకాలు అందించాం అని అన్నారు.
ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ప్రధాని గారూ, ప్రజాస్వామ్య స్వరాన్ని మీరు చెరిపివేయలేరు అని అన్నారు. భారతదేశ ప్రజలు మిమ్మల్ని సూటిగా ప్రశ్న అడుగుతున్నారు. నాకు సమాధానం చెప్పండి అంటూ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే, లోక్‌సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. 2004 నుంచి 2014 వరకు దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ఎన్నో భారీ స్కాంలు జరిగాయని విమర్శించారు. ఆ దశాబ్దం అవినీతి దశాబ్దం అని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉగ్రవాదం రాజ్యమేలిందని చెప్పారు. ఆ దశాబ్దకాలం దేశంలో రక్తపుటేరులు పారాయని విమర్శించారు. ఆ పదేళ్లు భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతే.. కేసులు ఓడిపోతే సుప్రీం కోర్టు తీర్పును కూడా తప్పుబట్టేవారన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై

చర్చ సందర్భంగా మాట్లాడిన మోడీ.. రాష్ట్రపతి ప్రసంగం దేశానికి ఆదర్శమని అన్నారు. ఆదివాసీ సమాజానికి గొప్ప గౌరవం దక్కిందన్నారు. నిన్న సభలో కొంత మంది సభ్యులు ఉత్సాహంగా వ్యాఖ్యలు చేశారన్నారు. నిన్న ఓ పెద్ద నాయకుడు రాష్ట్రపతిని విమర్శించారని రాహుల్ గాంధీని ఉద్దేశించి సెటైర్లు వేశారు. నేతల వ్యాఖ్యలు వారి మనసులోని ద్వేషాన్ని బయటపెట్టాయన్నారు.
ఒకప్పుడు భారత్ తన సమస్యల పరిష్కారానికి ఇతరులపై ఆధారపడేది..కానీ ఇపుడు భారత్ ఇతర సమస్యలను పరిష్కరిస్తుందని రాష్ట్రపతి చెప్పారని మోడీ గుర్తు చేశారు. భారత్ ఈ క్షణం కోసమే ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తుందని మోడీ చెప్పారు. దేశంలో అవినీతిని తరిమి కొట్టామని అన్నారు. మోడీ ప్రసంగం చేస్తున్నంత సేపు అధికారపక్ష సభ్యులు చప్పట్లతో బల్లలు చరిచారు. ప్రధాని తన ప్రసంగంలో ప్రతిపక్షాలకు అనేకసార్లు చురకలంటించారు. గతంలో తన సమస్యల పరిష్కారం కోసం భారత్ ఇతరులపైన ఆధారపడేదని, నేడు భారతే ఇతర సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. ఇది కొంతమందికి కంటగింపుగా ఉండొచ్చుని, తనకైతే గర్వంగా ఉందని ప్రధాని చెప్పారు. నిరాశలో ఉన్న కొందరు దేశ ప్రగతిని అంగీకరించలేకపోతున్నారని ప్రతిపక్ష నేతలను మోదీ ఎద్దేవా చేశారు. కొందరు నిరాశలో మునిగి పోయి దేశ విజయాలను సహించలేకపోతున్నారని మోదీ చెప్పారు. దర్యాప్తు సంస్థలను విపక్షాలన్నీ కలిసి విమర్శలు చేస్తున్నాయని మోదీ సెటైర్ వేశారు. ఈడీ దెబ్బకు ప్రతిపక్షనాయకులంతా ఏకతాటిపైకి వచ్చారన్నారు. ఈడీకి ధన్యవాదాలు చెప్పాల్సిందేనన్నారు. తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశానని, ప్రజలకు తనపై విశ్వాసం ఉందని, అది విపక్షాలకు అందదని ప్రధాని చెప్పారు. తాను 25 కోట్ల కుటుంబాల సభ్యుడినని మోదీ చెప్పారు. కొందరు ఒకే కుటుంబానికి సేవ చేశారని, తాను 25 కోట్ల కుటుంబాలకు సేవ చేస్తున్నానని మోదీ చెప్పారు. ఒకప్పుడు రైల్వే అంటే యాక్సిడెంట్లు గుర్తుకొచ్చేవని, నేడు వందే భారత్ రైళ్లు చూసి ప్రజలు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పారు. 2004 నుంచి 2014 వరకూ దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని ఆరోపించారు. దేశంలో ఆ పదేళ్లు రక్తపుటేర్లు పారాయన్నారు. భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. దేశంలో 70 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్ట్‌లు నిర్మిస్తే తమ ప్రభుత్వం 9 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్ట్‌లు నిర్మించిందని మోదీ చెప్పారు. జలమార్గాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరోవైపు మోదీ ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు అడ్డుకున్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది.

# మోహన్ భగవత్ కు సెక్యూరిటీ పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అప్రమత్తమైంది. మోహన్ భగవత్ పర్యటన కోసం తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎస్‌ఎస్పీ ఆనంద్ కుమార్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ధనంజయ్ కుమార్ అప్రమత్తంగా ఉన్నారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ సందర్శించాల్సిన మహర్షి గుహను కూడా ఎస్‌ఎస్పీ పరిశీలించారు. మోహన్ భగవత్ పర్యటన నేపథ్యంలో అన్ని ప్రాంతాలను తనిఖీ చేశామని, భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి సమస్య ఉండదని అధికారులు వెల్లడించారు. సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని, అలాగే పోలీసులు సాధారణ దుస్తుల్లో కూడా మోహరిస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10వ తేదీన మహర్షిలోని కుప్పఘాట్ ఆశ్రమంలో సద్గురు నివాసం ప్రారంభిం చబడుతుందని, అలాగే పరమహంస మహారాజ్‌పై రూపొందించిన డాక్యు మెంటరీ పోస్టర్‌ను ఆవిష్కరించడం కూడా గమనించదగ్గ విషయం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. మోహన్ భగవత్ కార్యక్రమం మూడు గంటల 45 నిమిషాల పాటు సాగనుంది. ఆయన మహర్షి మెహి తపస్సు చేసిన ప్రసిద్ధ గుహను కూడా సందర్శించనున్నారు. ఆ తరువాత ఆయన నౌగాచియాకు బయలుదేరనున్నారు.

# మోడీ జాకెట్ స్పెషల్ ఏంటో తెలుసా

(మొదటిపేజీ తరువాయి)

.బెంగళూరులో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్‌లో ప్రధాని మోదీకి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) ఈ జాకెట్‌ను బహుకరించింది. ఐవోసీ ఉద్యోగులు, సాయుధ దళాల కోసం స్థిరమైన వస్త్రాలను తయారు చేయడానికి 10 కోట్ల కంటే ఎక్కువ పెట్ బాటిళ్లు రీసైకిల్ చేయబడతాయి. బుధవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని సమర్పించేందుకు ప్రధాని మోదీ పార్లమెంటుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి రీసైకిల్ చేసిన ప్రత్యేక నీలిరంగు జాకెట్‌లో కనిపించారు. ఇటీవల ప్రభుత్వం రూ. 19,700 కోట్లతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. ఇది ఆర్థిక వ్యవస్థను తక్కువ కార్బన్ తీవ్రతకు మార్చడానికి, శిలాజ ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఈ రంగంలో సాంకేతికత, మార్కెట్ నాయకత్వాన్ని దేశం స్వీకరించేలా చేస్తుంది. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇంధన పరివర్తన, నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి రూ. 35,000 కోట్లను అందించారు. ప్రభుత్వం ఏడు ప్రాధాన్యతలలో గ్రీన్ ఎనర్జీని జాబితా చేశారు.

# ఏపి కేబినెట్ కీలక నిర్ణయాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదించింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్ రాయితీలకు కెబినెట్ అంగీకారించింది. యూనిట్టుకు రూ. 2 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు. వైద్యారోగ్య శాఖలో రిక్రూట్మెంట్ల కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు కెబినెట్ నిర్ణయించింది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యూనివర్శిటిల్లోని నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచారు. జేఎస్‌డబ్ల్యూన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థకు రామాయపట్నం పోర్టులో రెండు క్యాప్టివ్ బెర్తుల కేటాయించారు. నామినేషన్ పద్ధతిలో జేఎస్ డబ్ల్యూకు బెర్తుల కేటాయించారు. జే ఎస్ డబ్ల్యూ సంస్థకు 250 ఎకరాల భూమిని మారీటైమ్ బోర్డు ద్వారా కేటాయించేలా కెబినెట్ నిర్ణయించింది. టీటీడీకి ప్రత్యేక ఐటీ వింగ్‌కి ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొన్ని జిల్లాల కేంద్రాలను అర్బన్, రూరల్ మండలాలుగా విభజించేందుకు ఒప్పుకుంది. విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, ఒంగోలు, నంద్యాల, అనంత, చిత్తూరు జిల్లా కేంద్రాలను అర్బన్, రూరల్ మండలాలుగా విభజించాలని నిర్ణయించారు. తాడేపల్లిగూడెంలో పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటుకు అంగీకారించారు

# సిద్దేశ్వరం వద్ద కృష్ణ నదిపె"బ్రిడ్జ్ కమ్ బ్యారేజి" నిర్మంచండి

## పార్లమెంట్‌లో గళం విప్పిన "ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి

**నంద్యాల:**

నంద్యాల జిల్లా పార్లమెంటులో.. ముందుగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం తెలుపూతూ.. నూతనంగా మంజూరైన కల్వకుర్తి నుండి నంద్యాల నేషనల్ హైవేలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణ నది మీద మంజూరైన ఐకానిక్ బ్రిడ్జ్ కు బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజి నిర్మించాలని ఈరోజు పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వంను నంద్యాల ఎంపీ "పోచా బ్రహ్మానందరెడ్డికోరడం జరిగింది." . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత కరువుప్రాంతం రాయలసీమ, అలాగే ప్రభుత్వ లెక్కల ప్రకారం కూడా దేశంలోనే అతి తక్కువ వర్షపాత నమోదు ప్రాంతం రాయలసీమ. ఈ బ్రిడ్జ్ కమ్ బ్యారేజి ని కేవలం 1000 కోట్ల అతి తక్కువ ఖర్చుతో నిర్మాణం చేపట్టవచ్చును. ఇది శ్రీశైలం ప్రాజెక్టు రక్షణగా ఉంటుంది. అలాగే విద్యుత్ ఉత్పత్తికి,మరియు రాయలసీమ ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ పెరగటానికి చాలా అవకాశం ఉంటుంది. దీనికి ఏటువంటి భూ సేకరణ అవసరం లేకుండానే..ఈ బ్రిడ్జ్ కమ్ బ్యారేజి నిర్మాంచి రాయలసీమ రైతుల కష్టాలను తీర్చి రాయలసీమను సశ్య శ్యామలం చేయాలని కోరడం జరిగింది. 2.నంద్యాల జిల్లాలో ఎక్కువ శాతం రైతులు మిరప పంటను సాగుచేయడం జరుగుతుంది... అలాగే ఇక్కడి రైతులు మిరప పంటను చాలా నాణ్యతతో పండించటం జరుగుతుంది. ఈ మిరప పంటను మరియు పసుపు అమ్మడానికి రైతులు గుంటూరుకు వెళ్ళి చాలా ఇబ్బందులకి గురి అవుతున్నారు... కావున. రాయలసీమ రైతులను దృష్టిలో ఉంచుకోని నంద్యాల జిల్లా కేంద్రంలో "స్పైసి బోర్డును" (సుగంధ ద్రవ్యాల మార్కెట్) ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. 3. కర్నూలు మరియు నంద్యాల రెండు జిల్లా కేంద్రాలను కలుపుతూ.. కర్నూలు.. దూపాడు... ఓర్వకల్లు... కృష్ణమ్మ కోన... పాణ్యం... నంద్యాల వరకు కేవలం 68 కిలోమీటర్ల దూరం మాత్రమే కలదు... ఈ రెండు జిల్లా కేంద్రాలను కలుపుతూ నూతన రైలు మార్గం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ రైలు మార్గం ద్వారా హైదరాబాదు నుండి నంద్యాల మీదుగా తిరుపతి మరియు చెన్నై వెల్లడానికి రైలు మార్గం సులభతరం అవుతుంది. దీని ద్వారా అలాగే రైల్వే శాఖకు ఆదాయ వనరులు పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.. ఈ మార్గం మధ్యలో అనేకరకాల పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి అవి కూడా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని కేంద్రప్రభుత్వంను కోరడం జరిగింది.

# మఠం అభివృద్ధి పనుల నాణ్యత పై అధికారులు దృష్టి సారించండి..

**బిజెపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి**

**చంద్రబాబు రెడ్డి...**

**బ్రహ్మంగారి మఠం**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి కోరారు.
బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవినీతి



జరుగుతోందనీ హెచ్చరించారు.
పనులలో నాణ్యత లోపించి, నాసిరకంగా జరుగుతున్నాయని చెప్పారు.
శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్



పర్సన్ మరియు ఇతర అధికారులు పనుల నాణ్యత పై దృష్టి సారించాలని చంద్రఓబుల రెడ్డి డిమాండ్ చేశారు.

# లోకేష్ యువగళం కు సంఘీభావం గా పాద యాత్ర

**సిద్దవటం**


మండలం తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో లోకేష్ యువగలం పాదయాత్ర జయప్రదం కావాలని కోరుకుంటూ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జి బత్యాల చంగాలరాయుడు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ నిత్యపూజయ్య స్వామి కొనకు సిద్దవటం నుండి నిత్యపూజయ కొండకు సుమారు 18 కి మి పాదయాత్ర గా రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి జింక శివ,బీసీ సెల్ కార్యదర్శి ఓబీనేని శ్రీనివాసులు,31బూత్ సన్వీనర్ బండి ఓబులేసు, బోడిచర్ల శ్రీనివాసులు, రఘు, జనార్దన్ రాజు, పి. శంకర్, సుబ్బయ్య, కొండవీటి సింహం, పి. చిన్నయ్య, యనది, మరియు పార్ట్ అధ్యకుడు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి



దశనదా నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్ యాదవ్, బాబీలీ, హరి, మొదలగొన్న వారు పాదయాత్ర స్వామి కొనకు చేరుకొని స్వామి వారికీ అర్చన, రుద్రభిషేకం చేయించి నారా లోకేష్ చెప్పట్టిన యువగలం పాదయాత్ర సజావుగా జరగాలని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, మన నాయకుడు బీసీఆర్ ఎమ్మెల్యే కావాలని, గంట నరహరి ఎంపీ గా గెలవాలని స్వామి వారికీ ప్రత్యక పూజలు చేయించి 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు

# రాయలసీమకు చుక్కాని ....రాయల చెరువు......!

క్రీస్తుశకం 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ కృష్ణ దేవరాయలు రెండు కొండల మధ్య రాయలచెరువు కట్టించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నుంచి కార్వేటి నగరం వెళ్లే రహదారిలో అత్యంతమనోహరంగా, సుందరంగా ఈచెరువు ఉంది..రామచంద్రపురం కు అతి సమీపంలో ఉంది. 500 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల యొక్క వ్యూహాత్మక రచనకు రాయలచెరువు ఒక చుక్కని..చెరువు కట్టకు రాళ్లు సీసము వంటి వాటిని వాడి అత్యంత వ్యూహాత్మకంగా, గట్టిగా, దృఢంగా రాయలవారు నిర్మించారు..
చెరువు ఎత్తు 30 అడుగులు, పొడవు సుమారు 500 అడుగులు , వెడల్పు సుమారు 150 అడుగులతో చాలా పకడ్బందీగా విశ్వ విజేత రాయలవారు కట్టించారు..ఆనాటి కాలంలో ప్రజల దాహార్తి మరియు వ్యవసాయ పనుల నిమిత్త%శీ% నిర్మించబడిన అందాల చెరువు ఇది...



360 హెక్టార్ల విస్తీర్ణంలో సాగులో ఉంది.. రామచంద్రపురం, వెతుకుప్పం ,చంద్రగిరి, వడమాల పేట, రేణిగుంట, తిరుపతి మొదలగు ఆరు మండలాల వ్యవసాయ పనుల నిమిత్తం ఈ నీరు వాడుకలో ఉంది. చెరువుకు అతి సమీపంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయముఉంది. శ్రీ శక్తి పీఠము దేవాలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. గత ఏడాది కురిసిన వర్షాలకు ఈ చెరువుకు ఉత్తరభాగానా ఒక పెద్ద గండి పడింది. ఇంతకు మునుపు ఎన్నడూ చరిత్రలో ఇంత పెద్ద గండి ఎప్పుడు ఏర్పడలేదు..ఒకవేళ ఈ చెరువుకు గండి ఏర్పడితే దాదాపు 16 గ్రామాలు ముంపుకు గురి అవుతాయని స్థానికులు చెబుతారు..ఈ చెరువుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము 1950వ సంవత్సరంలో తన ఆధీనంలోకి తీసుకుంది. .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక కేంద్రం వారు రాయల చెరువులో పర్యాటకుల ను ఆకర్షించడానికి బోటింగ్ ఏర్పాటు చేశారు..అతి తక్కువ ఖర్చులో సుందరమైన ,సుమనోహరమైన, రెండు కొండల నడుమ ఉన్న ఉన్న అందాల చెరువును చూసి తరిద్దాం..

**బొమ్మిశెట్టి రమేష్**

**సీనియర్ వృక్షశాస్త్ర బోధకులు ,సీనియర్ జర్నలిస్ట్ ,చరిత్ర పరిశోధకుడు, కాలమిస్ట్, మోటివేషనల్ స్పీకర్,**

**మైదుకూరు, కడప జిల్లా. సెల్ నెంబర్ 9848373736..**



**నంద్యాల జిల్లా**

**నంద్యాల లో ఆచార్య NG రంగా యూనివర్సిటీలోని వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి**

# ఉగాది తర్వాత జగన్ బస్సు యాత్ర

**విజయవాడ :**

అధికార పార్టీ నేతలకు ఎప్పుడూ ఓ సమస్య వేధిస్తూ ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ద్వితీయ శ్రేణి నేతలతోనూ నేరుగా టచ్ లో ఉంటారు. కానీ అధికారంలోకి వచ్చాక అధికార బాధ్యతలతో పార్టీపై, క్యాడర్ పై దృష్టి పెట్టలేరు. ఫలితంగా వారు దూరమవుతారు. ఇలాంటి సమస్య వైఎస్ఆర్‌సీపీని వెంటాడుతోంది. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితిని మార్చి మళ్లీ ద్వితీయ శ్రేణి నేతల్ని పూర్తి స్థాయిలో యాక్టివ్ చేసేందుకు సీఎం జగన్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల గృహసారధుల్ని నియమించాలని ఆదేశించారు. ఇప్పుడు జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు ప్రత్యేకంగా ద్వితీయ శ్రేణి నేతలతో మాట్లాడాలని అనుకుంటున్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోలేదన్న భావన ఆ పార్టీ క్యాడర్ లో ఎక్కువ ఉంది. వాలంటీర్లను నియమించి.. అన్ని బాధ్యతలు వారికే ఇచ్చారు. దీంతో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలకు తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న ఆనందం లేకుండా పోయింది. అదే సమయంలో సీఎం జగన్ .. ద్వితీయ శ్రేణి నాయకత్వానికి చాలా దూరంగా వెళ్లారు. ఇప్పటి వరకూ మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీ అధిష్టానంతో నిత్యం టచ్‌లో ఉంటారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో సెకండ్ కేడర్ నాయకులంతా మంత్రులు, ఎమ్మెల్యేలకు అనుచరులుగానే ఉండిపోతున్నారు. వారికి ఏదైనా రాజకీయంగా ఇబ్బంది వస్తే స్థానికంగా ఉన్న శాసనభ్యులపైనే ఆధారపడాల్సి వస్తోంది. అదిష్టాన పెద్దలను నేరుగా కలిసి వారి సమస్యను చెప్పుకునే పరిస్థితి లేదు. ఇక నుండి ఆ తరహా ఇబ్బందులను పరిష్కరించి.. పార్టీపై నమ్మకం పెంచేందుకు సీఎం జగన్ వారితో సమావేశం అవ్వాలనుకుంటున్నారు. నియోజకవర్గాల సమీక్షలు చేస్తున్నప్పుడు ఒక్కో నియోజకవర్గం నుంచి యాభై మంది ద్వితీయ శ్రేణి నేతల్ని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ కు పిలిపిస్తున్నారు. అయితే అవి తరచుగా జరగడం లేదు. అందుకే సీఎం జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే సందర్భంలో స్థానిక శాసనసభ్యులతోపాటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమైన ద్వితీయ స్థాయి నాయకులకు కూడా ఆ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించాలని నిర్ణయించారు. నియోజకవర్గ స్థాయిలో వారి సమస్యలను కూడా తెలుసుకుని ఎక్కడికక్కడే పరిష్కరించేలా ఏర్పాట్లు చేయాలనుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారంతా ఆ ఎమ్మెల్యేతో వెళ్లిపోతున్నారు. దీన్ని నిలువరించడానికైనా.. .ద్వితీయ శ్రేణి నేతలకు తామున్నామనే భరోసా ఇవ్వాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. నెల్లూరులో పార్టీ పరిస్థితులతో వైసీపీ హైకమాండ్‌కు పరిస్థితి అర్థమయింది. నెల్లూరులో టీడీపీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేరు. అందరూ వైఎస్ఆర్‌సీపీకి చెందిన వారే. కానీ ఇప్పుడు మేయర్ కూడా తాను వైఎస్ఆర్‌సీపీ కాదని.. కోటంరెడ్డి పార్టీ అంటున్నారు. ఇది హైకమాండ్‌ను ఆశ్చర్య పరుస్తోంది. ఆయా నేతలకు కోటంరెడ్డి తప్ప ఇతర పెద్ద నేతలవరూ పరిచయం లేదని.. కనీసం నెల్లూరు జిల్లా మంత్రి కూడా వారిని కలవలేదని తేలింది. దీంతో అలాంటి గ్యాప్ ఉంటే ఎప్పటికైనా నష్టమేనని భావించి ఇక నుంచి సందర్భం వచ్చినప్పుడల్లా ద్వితీయ శ్రేణి నేతలతో సమావేశం కావడం, పార్టీలో వారికి మరింత ప్రాధాన్యతను పెంచాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# తిరుపతి రైల్వేస్టేషన్ కు మహర్దశ

**తిరుపతి :**

రానున్న 40 ఏళ్లపాటు రైలు ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు తిరుపతి రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, రెండేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించారు. 2022 మేలో అప్‌గ్రేడేషన్ పనులను ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే.. ప్రాజెక్ట్ సకాలంలో పూర్తయ్యేలా అన్ని స్థాయిలలో పనిని పర్యవేక్షిస్తున్నట్లు మంగళవారం తెలిపింది. ఈ పని ఈపీసీ మోడ్‌లో ఇవ్వబడింది. మొత్తం ప్రాజెక్ట్ ఫిబ్రవరి, 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుతం ఉన్న స్టేషన్ భవనానికి దక్షిణం వైపున కొత్త స్టేషన్ భవనం రాబోతోంది. జియోలాజికల్ సర్వే పూర్తయిన తర్వాత క్యాంపు కార్యాలయం, కాంక్రీట్ ల్యాబ్, స్టోరేజీ షెడ్ల ఏర్పాటు, మిగిలిన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కొత్తగా నిర్మించనున్న స్టేషన్ భవనానికి 100 శాతం పునాదుల శంకుస్థాపన పూర్తయింది. ఇప్పటి వరకు, ఫౌండేషన్‌లు, బేస్‌మెంట్ ఫ్లోర్ యొక్క స్తంభాలు, రిటైనింగ్ వాల్‌లో సుమారు 7,450 క్యూబిక్ మీటర్ల కాంక్రీటును ఉపయోగించారు. తదుపరి దశలో, బేస్‌మెంట్ ఫ్లోర్ కోసం కాంక్రీట్ స్లాబ్‌ను సెంట్రింగ్, షట్టరింగ్‌కు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయని, వేగంగా పురోగమిస్తున్నాయని ఎస్‌సీఆర్ తెలిపింది. ఇప్పటి వరకు దాదాపు 20 శాతం పనులు పూర్తయ్యాయికొత్త స్టేషన్ బిల్డింగ్‌లో భాగంగా భారీగా నీటిని నిల్వచేసే సామర్థ్యంతో అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రానుంది. దీని కోసం, భూగర్భ ట్యాంకు నిర్మాణంతో పాటు దాని పునాదుల శంకుస్థాపన కోసం రెండు తవ్వకం పనులు కూడా పూర్తయ్యాయి.అప్‌గ్రేడ్ చేసిన స్టేషన్‌లో భాగంగా ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ ప్యాసింజర్‌లను హ్యాండిల్ చేయడానికి రెండు కొత్త ఎయిర్‌కోర్సులను నిర్మించాలని యోచిస్తున్నారు. ఈ ఎయిర్‌కోర్స్‌లు 35 మీటర్ల వెడల్పుతో ఉంటాయి. స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌లను. స్టేషన్ భవనాలకు రెండు వైపులా (ఉత్తరం, దక్షిణం) కలుపుతాయి. తిరుపతి స్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, దీంతో పనులకు ఆటంకం కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. స్టేషన్‌లో ప్రయాణికులకు, రైళ్ల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత జాగ్రత్తగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఏపీలో ముందస్తు ఖాయమేనా!!

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ సర్కార్ పరిస్థితి ముందు చూస్తే గొయ్యి, వెనుక చూస్తే నుయ్యి అన్నట్లుగా తయారైంది. ఎన్నికలకు ఇంకా ఏడాది పైగా సమయమున్నా.. జగన్ సర్కార్ ఇప్పుడో.. ఇహనో అసెంబ్లీ రద్దు చేసి ముందస్తుకు వెళ్లాలని నిర్ణయం తీసేసుకుందా అన్నట్లుగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. అదే సమయంలో ముందస్తుకు వెళితే కొండ నాలుక్కి మందు వేస్తే ఉన్న నాలుక కూడా ఊడినట్లు అన్న చందంగా ముందుగానే అధికారం కోల్పోవలసి వస్తుందా అన్న సందేహమూ వైసీపీ ప్రభుత్వాన్నీ, పార్టీ ముఖ్యులనూ వెంటాడుతోంది. ఇప్పుడు జగన్ ప్రభుత్వం కూడా సరిగ్గా అటువంటి సంకట స్థితినే ఎదుర్కొంటోంది. ముందస్తుకు వెళ్లకుంటే ఇప్పటికే దిగజారిన ప్రభుత్వ ప్రతిష్ట మరో ఏడాది కాలంలో అధమ స్థాయికి పడిపోయేలా ఉంది. అలాగని ముందస్తుకే వెళితే.. ఎప్పుడో ఏడాది తరువాత చేజారాల్సిన అధికారం అంతకంటే ముందే చేయి జారిపోతుంది. ఇప్పుడు ఏపీ సర్కార్ పరిస్థితి సరిగ్గా అలాగే ఉంది. ముందస్తుకు వెళ్లటయా? మానుటయా అన్న సందిగ్ధంతో పడి కొట్టుమిట్టాడుతోంది. ఒక వైపు ముందస్తుకు రెడీ అయిపోతూనే.. మరో వైపు వేచి చేద్దాం అన్నట్లుగా వ్యవమరిస్తోంది. అందుకే చూస్తే కదులుతున్న అధికార పీఠం.. ఇటు చూస్తే కమ్ముకొస్తున్న ప్రజా వ్యతిరేకత.. అసెంబ్లీ రద్దు చేసి ముందస్తుకు వెళ్లడమా? వ్యతిరేకతను పట్టించుకోకుండా అధికారాన్నిపట్టుకు వేలాడుతూ మిగిలిన ఏడాది గడిపేయడమా? అన్నది జగన్ సర్కార్ కు ఎటూ తేల్చుకోలేని సందిగ్ధ పరిస్థితిని తీసుకు వచ్చింది. సరిగ్గా అదే సమయంలో మండల, డివిజన్ స్థాయిలో ఉన్న ఖాళీలన్నిటినీ వెంటనే భర్తీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ.. సీఎంవో కార్యాలయం నుంచి ఆదేశాలుజారీ అయ్యాయి. దీంతో జగన్ ముందస్తుకే మొగ్గు చూపుతున్నారని అంతా భావిస్తున్నారు. నిజానికి ముందస్తుకు వెళ్లినా, షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరిగినా ఓటమి తథ్యమన్న భావనకు ఇప్పటికే వైసీపీ నేతలు వచ్చేశారనీ, అందుకే.. ముందస్తుకు వెళ్లడమా? షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు వచ్చే వరకూ ఆగటమా? అన్న సంశయంలో పడ్డారనీ అంటున్నారు. మరో ఏడాదిన్నర ప్రభుత్వాన్ని నడపడం, అంటే షో రన్ చేయడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుండటంతో ముఖ్యమంత్రి ముందస్తుకే మొగ్గు చూపుతున్నారని పార్టీ నేతలే చెబుతున్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల అయితే.. జగన్ ఎప్పుడు అనుకుంటే అప్పుడే ఎన్నికలు జరుగుతాయని ముందస్తు విషయంలో బంతి జగన్ కోర్టులో ఉందని తేల్చేశారు.ముందస్తు ఎన్నికలకు పోతే ముందుగానే ఇంటికి పోతామని సొంత పార్టీ ఎమ్మెల్యేలే హెచ్చరిస్తున్నారు. అలాగని షెడ్యూల్ దాకా అగుదామంటే..మొదటికే మోసం వచ్చేలా వుంది. అందుకే అధికార పార్టీ నేతలు ముందస్తు ఎన్నికల విషయంలో ఓ రోజు ఔననీ, మరో రోజు కాదనీ ఆల్ మోస్ట్ నిర్ణయం తీసుకోవడానికి రోజు హెడ్ అండ్ టెయిల్ వేసుకుని ఆ మేరకు రోజుకో విధంగా మాట్లాడుతోంది.వాస్తవానికి ముందస్తు ఎన్నికల మాట ముందుగా వచ్చింది అధికార పార్టీ నేతల నుంచే. ఒక సారి కాదు ఒకటికి పది సార్లు జగన్ సర్కార్ లో సకల శాఖల మంత్రిగా వ్యవహారిస్తున్న పలు మార్లు ముందస్తు ప్రస్తావన తీసుకు వచ్చారు. నిజానికి, ప్రతిపక్ష పార్టీలు, ముందస్తు ఎన్నికలకు సంబంధించి అధికార పార్టీ వ్యూహాత్మకంగా తీసుకు వస్తున్న ముందస్తు చర్చను విపక్షాలే కాదు.. ప్రజలు కూడా పట్టించుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు.ముందస్తా కాదా అన్న విషయం పక్కన పెడితే ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని విపక్షాలతో పాటు జనం కూడా ఎదురు చూస్తున్నారు. ఈ విషయం స్పష్టంగా తెలిసినా వైసీపీ అగ్రనేతలు, ప్రభుత్వ పెద్దలూ మాత్రం తమను తాము మభ్యపెట్టుకోవడమే కాకుండా.. ప్రజలను కూడా మభ్య పెడదామని, పెట్టగలమని భావిస్తున్నారు. .అయితే, ఒకసారి ప్రజలు నిర్ణయానికి వచ్చిన తర్వాత ముందస్తు అయినా, కాకపోయినా ఫలితంలో పెద్ద తేడా ఉండదని పరిశీలకులు అంటున్నారు. అయినా ఇప్పుడు బంతి వైసీపీ కోర్టులోనే ఉందనీ, ముందస్తు అయినా కాకపోయినా ఫలితం ఏమిటన్నది ఇప్పటికే ఆ పార్టీకి అర్థమైపోయిందనీ అంటున్నారు.

# అమలాపురానికి కొత్త క్యాండిడేట్

**కాకినాడ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆమలాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. దివంగత లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి ఈ నియోజకవర్గం నుంచే ప్రాతినిధ్యం వహించారు. అనేక మంది నాయకులు తమ మార్కు రాజకీయంతో ప్రజల మన్ననలు పొందారు. అలాంటి అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం స్థానిక ప్రజలకు మరో కొత్త నాయకుని పరిచయం చేయబోతుందా? 2014 నాటి పరిస్థితులు మళ్లీ తెరపైకి రానున్నాయా అనే సందేహం కలుగుతుంది. 2014లో అప్పటి వరకు మొఖం తెలియని ఐఆర్ఎస్ ఉన్నతాధికారి పండుల రవీంద్రబాబు ఒక్కసారిగా తెరపైకొచ్చి తెలుగుదేశం పార్టీ తరఫున విజయం సాధించారు. అనంతరం 2019లో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్ సభ స్పీకర్ బాలయోగి కుమారుడు హరీష్ బాలయోగి పోటీ చేశారు. ఈయన ఎంపీ చింత అనురాధపై ఓటమి పాలయ్యారు. అయితే అప్పటి నుంచి అధిష్టానం నిర్ణయం మేరకు హరీష్ బాలయోగి నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ప్రతిపక్ష నేతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.ఇటీవల తెలుగుదేశం పార్టీ అధిష్టానం హరీష్ బాలయోగిని పీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించింది. పీగన్నవరం నియోజకవర్గానికి పలుమార్లు ప్రాతినిధ్యం వహించిన పులపర్తి నారాయణమూర్తి మృతి చెందటంతో అక్కడ టీడీపీకి బలమైన అభ్యర్థులు లేకుండాపోయారు. పీ గన్నవరంలో పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ బలమైన నాయకత్వం లేక అంతంతమాత్రమే ఉంది. అయితే వైసీపీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు జరగకపోవడంతోపాటు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, సరైన సత్సంబంధాలు కొనసాగించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గడపగడపకూ కార్యక్రమంతో పాటు పలుమార్లు నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే చిట్టిబాబుపై అక్కడి ప్రజలు బాహాటంగానే వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో పీ గన్నవరంలో టీడీపీ నుంచి మంచి అభ్యర్థిని నిలిపితే గెలుపు తథ్యమని భావించి హరీష్ బాలయోగిని అక్కడకు పంపినట్లు తెలిసింది

# కాకినాడలో తల్లి పాల బ్యాంక్

**కాకినాడ :**

తల్లి పాల దానం చేయవచ్చు. తల్లి పాలు దానం చేయడమేమిటని ఆశ్చర్యపోతున్నారా! ఔను.. తల్లి పాలను సైతం ఇకనుంచి దానం చేయొచ్చు. తల్లి పాలకు దూరమైన బిడ్డలకు ప్రాణ భిక్ష, ఆరోగ్య భిక్ష కల్పించవచ్చు. రక్తదానం మాదిరిగా అమ్మ పాలను దానంగా స్వీకరించి నిల్వ చేసేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా కాకినాడలో 'మదర్ మిల్క్ బ్యాంక్' సిద్ధమవుతోంది. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి (జీజీహెచ్) పీడియాట్రిక్ విభాగం పైఅంతస్తులో 8 గదులతో ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న 'సుశేణ హెల్త్ ఫౌండేషన్' మధ్య ఇందుకు సంబంధించి ఇటీవల ఒప్పందం కుదిరింది. ఆ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ సంతోష్‌కుమార్ దేశంలోనే 8వ మదర్ మిల్క్ బ్యాంక్‌ను ఈ నెల 13న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫౌండేషన్ రూ.కోటితో మూడు విడతల్లో దీని నిర్మాణం చేపడుతోంది.తల్లి పాలు బిడ్డ ఎదుగుదల, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో కీలకం. వీటి ప్రాధాన్యత తెలియకపోవడం వల్ల కొందరు.. శరీరాకృతి మారిపోతుందనే అపోహతో మరికొందరు.. తల్లి పాలు రాక ఇంకొందరు పిల్లలు చనుబాలకు దూరమవుతున్నారు. ప్రత్యామ్నాయంగా పోత పాలతో బిడ్డ ఆకలి తీరుస్తుండటం వల్ల బిడ్డల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఆరోగ్యాన్ని పరోక్షంగా దెబ్బ తీస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రుల్లో ఎక్కువగా ప్రసవాలు జరిగే టాప్?5లో ఉన్న కాకినాడ జీజీహెచ్‌ను 'సుశేణ' హెల్త్ ఫౌండేషన్ ఎంపిక చేసుకుంది. నవజాత శిశువు నుంచి రెండేళ్ల బిడ్డ వరకు ఈ బ్యాంక్‌లో పాలు ఇస్తారు. తల్లి బిడ్డకు ఇవ్వగా మిగులు పాలను సేకరించి అవసరమైన పిల్లలకు అందిస్తారు. హెచ్ఐవీ, వీడీఆర్ఎల్ (వెనెరియల్ డిసీజ్ రీసెర్చ్ లేబొరేటరీ టెస్ట్), హెపటైటిస్ పరీక్షల్లో నెగిటివ్ వస్తేనే తల్లి పాలు తీసుకుంటారు. కాగా, ఇక్కడ తల్లుల చనుబాల పరిమాణం పెంచేందుకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పిస్తారు.మసాజ్ థెరఫీ, న్యూట్రిషనల్ ట్రీట్‌మెంట్ (పోషకాలతో కూడిన వైద్యం), మదర్‌కేర్ (బిడ్డను హత్తుకుని పాలిచ్చే) తరహాలో తల్లులకు బిడ్డలను కనీసం గంటపాటు హత్తుకుని ఉండేటట్టు ఈ బ్యాంక్‌లోని ప్రత్యేక వార్డులో నిపుణుల పర్యవేక్షణలో ఉంచుతారు. ఇలా ఈ బ్యాంక్‌లో రెండు, మూడు రోజులు ఉంచి తల్లులకు అవగాహన వచ్చాక ఇంటి వద్ద ఇదే విధానాన్ని అనుసరించాలని సూచించి పంపేస్తారు. స్వచ్ఛంద దాతలు జీజీహెచ్ మిల్క్ బ్యాంక్‌కు వచ్చి పాలు దానం చేయవచ్చు.ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా ఉచితం. తొలి దశలో సేకరించిన పాలను నిల్వ చేయకుండా వెంటనే అవసరమైన శిశువులకు పట్టిస్తారు. రెండో దశలో పాలను నిల్వ చేస్తారు. కనీసం 6 నెలల నుంచి గరిష్టంగా ఏడాది పాటు వాటిని పాడవకుండా భద్రపరుస్తారు. ఇందుకు ప్రత్యేక యంత్రాలు జీజీహెచ్‌లో సిద్ధమయ్యాయి. తొలి దశ ప్రారంభమైన నెల రోజుల వ్యవధిలో మిల్క్ పాశ్చరైజేషన్ జరిగేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

# రాకాసి అలలపై ఇస్రో నిఘా

**విశాఖపట్టణం :**

విశాఖలో ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన సుందరమైన బీచ్‌లు పర్యాటకులను కట్టిపడేస్తుంటాయి. చల్లని గాలులు.. సుతి మెత్తని ఇసుక? కవ్వించే కెరటాలు కాలి పాదాలకు తాకుతూ అలా వెళుతూ ఉంటే వాటి వైపు ఆకర్షితులవకుండా ఉండలేరు సందర్శకులు. అందుకే కేవలం విశాఖ నుంచి మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి కూడా వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఆర్కే బీచ్‌తో పాటు ఋషికొండ, యారాడ, సాగర్ నగర్, భీమిలి వేటికవే ప్రత్యేకతను సంతరించుకుని పర్యాటకలను తన వైపు అట్రాక్ట్ చేస్తూ ఉంటాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఈ తీర ప్రాంతలు కొన్ని సందర్భాల్లో డెడ్లీ బీచ్ లుగా మారిపోతున్నాయి. ఎందుకంటే? కనిపించకుండా అలల మాటున వచ్చే రిప్ కరెంట్స్ సందర్శకుల పాలిట మృత్యు కెరటాలుగా మారుతున్నాయి. రాకాసి అలలుగా పిలిచే ఈ రిప్ కరెంట్.. అమాంతంగా సందర్శకులను మింగేస్తున్నాయి. గాలి ద్వారా ఏర్పడిన అలలు నీటి అడుగున బలమైన ప్రవాహంగా మారి తీర ప్రాంతం వైపు దూసుకు వస్తున్నాయి. చాప కింద నీరుల.. కెరటాల కింద నుంచి వచ్చి అమాంతంగా తీరంలో జలకాలాడే జనాలను లాగేస్తోంది.అలలు రిప్ కరెంట్‌గా మారి తీరాన్ని తాకినప్పుడు సముద్రపు అడుగున బలమైన ప్రవాహంలా ఏర్పడుతుంది. రిప్ కరెంట్ సెకనుకు రెండు నుంచి ఎనిమిది అడుగుల వేగం ఉంటుంది. తీరం వైపు దూసుకు వచ్చే రిప్ కరెంట్? తీరని తాకినప్పుడు ఒకలా ఉండి, వెనక్కి వెళ్ళినప్పుడు దాని రూపాన్ని మార్చుకుంటుంది. రిప్ కరెంట్ చీలి పది అడుగుల నుంచి వందల అడుగుల



వెడల్పు వరకు విడిపోయి రెప్పపాటులో వెనక్కి మల్లుతుంది. ఈ సమయంలోనే అక్కడ ఉన్న సందర్శకుల కాళ్ల కింద ఇసుక కొట్టుకుపోయి కెరటాల తాకిడితో సముద్రం లోపలికి లాక్కెళ్ళిపోతుంది. రెప్పపాటులో జరిగే ఈ రిప్ కరెంట్ ప్రభావంతో ఆటుపోట్ల సమయంలో గజ ఈతగాళ్లు కూడా బయటపడలేని సందర్భాలు అనేకం ఉన్నాయి.ప్రతీయేటా బీచ్ ప్రమాదాల బారిన పడి పదుల సంఖ్యలో సందర్శకులు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో జీవీఎంసీ పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. లైఫ్ గాడ్స్ పేరుతో గజ ఈతగాలన్ని నియమించింది. సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉండే బీచ్‌లలో పహారా ఏర్పాటు చేస్తోంది.. చాలా సందర్భాల్లో బీచ్ లో కొట్టుకుపోతున్న సందర్శకులను గజతగాళ్లు రక్షించారు. అయినప్పటికీ ఆ కెరటాల రాకను ముందస్తుగా పసిగట్ట లేకపోవడంతో ఇప్పటివరకు ప్రమాదాల తీవ్రత పెరుగుతూ వస్తోంది. దీంతో ఇస్రో డెవలప్ చేసిన ఎనీబటజీఞ. ఐనీల.తిని వెబ్సైట్ ఇచ్చే సమాచార వ్యవస్థను అందిపుచ్చుకొని విశాఖ సిటీ పోలీసులు ముందుకు వెళున్నారు.దేశంలోనే 175 బీచ్ లలో గత 20 ఏళ్ల కాలంలో జరిగిన ప్రమాదాల్లో కెరటాల తీవ్రతను అంచనా వేస్తూ పరిశోధనలు నిర్వహించారు. సందర్శకుల ప్రాణాలు తోడేస్తున్న రిప్ కరెంట్ రాకను ముందుగానే పసిగట్టేలా సమాచార వ్యవస్థను సిద్ధం చేసి ఆ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు. కచ్చితంగా ఏ బీచ్ లో ఎప్పుడెప్పుడు ప్రమాదకర పరిస్థితిలో కెరటాలు వస్తున్నాయి అన్నది స్పష్టంగా తెలుసుకునేలా సమాచారాన్ని బీచ్‌ల వారీగా అందులో అప్ డేట్ చేస్తున్నారు. దీంతో ఈ అధునాతన సాంకేతిక వ్యవస్థ ద్వారా వచ్చే సమాచారాన్ని అందిపుచ్చుకొని విశాఖ సిటీ పోలీసులు బీచ్ లో మరింత రక్షణ వ్యవస్థను మెరుగుపరిచేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఐదు రోజులు ముందస్తుగానే సమయం తేదీ వారీగా కెరటాల తాకిడి, తీవ్రత తెలిపేలా ఈ సమాచార వ్యవస్థ ఉండడంతో సందర్శకుల ప్రాణాలకు మరింత భరోసానిచ్చేలా పోలీసులు ముందుకు వెళ్తున్నారు. కేవలం పోలీసులే కాదు, ఈ వెబ్సైట్ ద్వారా ఇతర ప్రాంతాల నుంచి బీచ్‌లకు వచ్చే పర్యాటకులు కూడా అప్రమత్తంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు నిపుణులు. ఎవరు ఎన్ని చర్యలు చేపట్టినా? ఎవరికి వారు నియంత్రించుకుంటూ బీచ్ సందర్శనలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సో బీచ్‌లో ఎంజాయ్‌తో పాటుగానే అలర్ట్‌గా ఉండటం కూడా అంతే ముఖ్యం

# టీచర్ల బదిలీలపై కీలక నిర్ణయం

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వ టీచర్ల బదిలీలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయుల బదిలీల్లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. జీవో 317తో బదిలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును కూడా పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 14 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ ఖాళీలతో పాటు ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందేందుకు సీనియారిటీ జాబితాను జనవరి 27న సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈఓలు) ప్రకటించారు. విద్యాశాఖ బదిలీలకు సంబంధించిన మార్గ దర్శకాలపై జనవరి 26న జీఓ కూడా జారీ చేశారు. ఇటీవల జరిగిన డీఈఓల సమావేశంలో ఇచ్చిన కాలపట్టిక, మార్గదర్శకాల్లోని అంశాలే జీఓలో ఉన్నాయి. బదిలీల కోసం జనవరి 28 నుంచి మూడ్రోజులపాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్రంలో 2015 జులైలో చివరి సారిగా పదోన్నతులు, బదిలీలు ఒకేసారి జరపగా...మళ్లీ ఏడున్నర సంవత్సరాల తర్వాత ఆ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. 2018లో బదిలీలు మాత్రమే చేశారు. ఈసారి మొత్తం 9,700 మందికి పదోన్నతులు దక్కనున్నాయి. మరో 30 వేల మంది బదిలీ కానున్నారు. మొత్తం 37 రోజులపాటు కొనసాగనున్న ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను నియమించారు.

మల్టీ జోన్-1లోని 19 జిల్లాల్లో 2,420 మంది ప్రధానోపాధ్యాయులు ఉండాలి. అందులో 1096 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మల్టీ జోన్-2లో 14 జిల్లాల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల మంజూరు పోస్టులు 1966 ఉండగా.. అందులో 906 ఖాళీగా ఉన్నాయి. వీటిని ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయనున్నారు.

**317 జీఓ ఉపాధ్యాయులకు నిరాశే..**

గత సంవత్సరం జనవరిలో 317 జీఓ ద్వారా కొత్త జిల్లాల వారీగా ఉపాధ్యాయులను కేటాయించారు. ఆ క్రమంలో దాదాపు 25 వేల మంది ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీకి కనీస స్టేషన్ సర్వీస్ రెండు సంవత్సరాలు కాకుండా జీరో సర్వీస్‌తో 317 జీఓ బాధితులకు కూడా దరఖాస్తుకు అవకాశం కల్పించాలని పలు సంఘాలు విద్యాశాఖకు విన్నవించినా పట్టించుకోలేదు. దాంతో ఇప్పటి వరకు ఉన్న ఆశ ఆ ఉపాధ్యాయుల్లో ఆవిరైపోయింది. అందరికీ అవకాశం ఇస్తే మారుమూల పాఠశాలల్లో పనిచేసే వారు ఉండరని ప్రభుత్వం భావించినట్లు తెలిసింది. ఉపాధ్యాయ సంఘాలు మాత్రం ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు పని చేసే చోటే ఉంటారని, ఆ తర్వాత టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్టు(టీఆర్‌టీ) ద్వారా కొత్త ఉపాధ్యాయులు వస్తారు కదా అని చెప్పినా ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో ప్రకటన వచ్చిన వెంటనే కొంతమంది ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై స్పందించిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తాజాగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది.

# సిటీ రోడ్ల పై డబుల్ డెక్కర్ బస్సులు

**హైదరాబాద్ :**

ఒకప్పుడు హైదరాబాద్ అంటే ఠక్కున గుర్తొచ్చే వాటిలో చార్మినార్, బిర్లామందిర్, జూపార్క్ ఎంత ఫేమసో.. డబుల్ డెక్కర్ బస్సులు కూడా అంతే ఫేమస్. పట్నం వచ్చిన వారు కచ్చితంగా డబుల్ డెక్కర్ బస్సులు ఎక్కాలని ఆశపడే వాళ్లు. చిన్నారుల నుంచి పెద్దల వరకు డబుల్ డెక్కర్ బస్సులో నగరంలో తిరిగే వాళ్లు. అయితే కాలక్రమేణా నగరంలో డబుల్ డెక్కర్ బస్సులు పూర్తిగా కనుమరుగయ్యాయి. బస్సులు మెయింటేనెన్స్ తదితర కారణాలలో అప్పటి ఏపీఎస్ ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సులను నిలిపివేసింది.అయితే తాజాగా హైదరాబాద్‌లో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు రోడ్డెక్కాయి. గతంలో ఓ నెటిజన్ మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేస్తూ హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టాలని కోరగా దానికి కేటీఆర్ స్పందిస్తూ త్వరలోనే తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇచ్చిన మాట మేరకు ఎట్టకేలకు డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీ ఎస్ శాంతి కుమారి, ఎంపి రంజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ పాల్గొన్నారు.ఫార్ములా ఈ ట్రాక్ దగ్గర ఈ నెల 11 వరకు ట్యాంక్ బండ్ చుట్టూ తిరగనున్న బస్సులు. ఆ తర్వాత టూరిజం బస్సులుగా సిటీలో తిరగనున్న ఆరు డబుల్ డెక్కర్ బస్సులు. ప్రస్తుతం డబుల్ డెక్కర్ బస్సులను కేవలం టూరిజానికే పరిమితం చేశారు. అయితే సాధారణ ప్రయాణికులకు ఈ బస్సులను ఎప్పుడు అందుబాటులోకి తీసుకొస్తారన్నదానిపై స్పష్టత రాలేదు. ఆరు బస్సులు ఆర్డర్ ఇవ్వగా మూడు రెడీ అయ్యాయి. త్వరలో మరో మూడు డబుల్ డెక్కర్ బస్సులు కొనుగోలు చేయనున్నారు. మొత్తం 20 డబుల్ డెక్కర్ బస్సులు కొనుగోలు చేయాలని ఊఓఆం ప్లానింగ్ చేస్తోంది. 2.16 కోట్ల వ్యయం తోఒక్కో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సు కొనుగోలు చేయనున్నారు

# కోటంరెడ్డి కేసులో కొత్త ట్విస్ట్

**నెల్లూరు :**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో కొత్త ట్విస్ట్. అది ట్యాపింగ్ కాదు ఆడియో అంటూ మీడియా ముందుకొచ్చారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్నేహితుడు రామశివారెడ్డి. కోటంరెడ్డి వినిపించిన ఆడియోలో అవతల వైపు ఉన్న వ్యక్తే ఈ రామశివారెడ్డి. తనది ఆండ్రాయిడ్ ఫోన్ అని, తన ఫోన్‌లో ప్రతి కాల్ రికార్డ్ అవుతుందని చెప్పారు. ట్యాపింగ్ ఆరోపణలు, అసలు ఏం జరిగిందనేది పూర్తి వివరించి చెప్పారు. వేరొక కంట్రాక్టర్‌కు నా ఫోన్ నుంచి షేర్ అయ్యిందన్నారు. నా ఫోన్ కేంద్ర హోంశాఖకు.. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడానికి సిద్ధమే అని అన్నారు. కేవలం యాధృచ్ఛికంగా కాల్ రికార్డయింది. ఒక కాంట్రక్టర్ నా ఫోన్‌లోని వాయిస్ రికార్డును తీసుకున్నారు. నా ఫోన్‌లోనే రికార్డయిందని నేనే చెబుతున్నా.. ట్యాపింగ్ అంటూ ఇంత వివాదం అవుతుందని ఊహించులేదు.కోటంరెడ్డి చెబుతున్నట్లుగా ఇది ఫోన్ ట్యాపింగ్ కాదు.. ఇది కేవలం రికార్డింగ్ మాత్రమే అని తెలిపారు. మా ఇద్దరివీ ఐఫోన్‌లు అని కోటంరెడ్డి అబద్ధం చెప్పారు. నేను ఎవరో సీఎం జగన్‌కు తెలీదు. ఏదో ఊహించుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. నాపై ఎవరి ఒత్తిడీ లేదు.. వాస్తవం చెప్పేందుకే మీడియా



ముందుకొచ్చా. ట్యాపింగ్ అంటూ కోటంరెడ్డి ఇంత హంగామా చేసినందుకే సమాధానం చెప్పాలని వాస్తవాలు వెల్లడిస్తున్నాను. వైఎస్ కుటుంబంపై నాకు ఎనలేని విశ్వాసం ఉంది. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కోటంరెడ్డి స్నేహితుడు రామశివారెడ్డిఇదిలావుంటే, ఎమ్మెల్యే కోటంరెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేస్తుందని ఆరోపించిన కోటంరెడ్డి ఇప్పుడు ఈ వ్యవహారంలో మరో అడుగు ముందుకు వేశారు. కొద్ది రోజులుగా ఏపీ ప్రభుత్వం.. వైసీపీ నేతల పైన తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి ఇప్పుడు ఎంపీ.. రూరల్ కొత్త ఇంఛార్జ్ ఆదాల పైన మండిపడ్డారు. ఆదాల నామినేషన్ల ముందు రోజు వైసీపీలో చేరారని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ప్రజలు తీర్పును శిరసా వహిస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులు తనతోనే ఉంటారనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఇటు కోటంరెడ్డి లక్ష్యంగా వైసీపీ నెల్లూరు రూరల్ లో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో కోటంరెడ్డి కౌంటర్ స్ట్రాటజీ అమలు చేస్తున్నారు.కోటంరెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేసారంటూ ప్రభుత్వ పెద్దల పైన ఆరోపణలు చేసారు. ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి తనకు తన ఫోన్ రికార్డు పంపారని.. ఆ రికార్డు తాను తన స్నేహితుడితో మాట్లాడిందిగా వెల్లడించారు. తనది..తన స్నేహితుడిది ఇద్దరిదీ ఐ ఫోన్ అని చెప్పిన కోటంరెడ్డి.. ఆ రెండు ఫోన్లలో రికార్డింగ్ అవకాశం లేదని చెప్పుకొచ్చారు. తనతో పాటుగా పలువురి ఫోన్లు ట్యాప్ అవుతున్నాయంటూ కోటంరెడ్డి తీవ్ర ఆరోపణలు చేసారు.దీని పైన మంత్రులు..మాజీ మంత్రులు స్పందించారు. ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు. ఇప్పుడు ఇదే వ్యవహారం పైన కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఎమ్మెల్యే కోటంరెడ్డి లేఖ రాసారు. తన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని లేఖలో అభ్యర్థించారు. అవకాశం వచ్చినప్పుడు కేంద్ర హోంశాఖకు నేరుగా ఫిర్యాదు చేస్తానన్నారు

# 7 నెలల్లో 77 వేల టిక్కెట్లు

**హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) బాలాజీ దర్శన్ టికెట్లకు భక్తుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఏడు నెలల్లో 77,200 మంది భక్తులు ఈ టికెట్లను బుక్ చేసుకుని.. క్షేమంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. గత ఏడాది జులైలో 3,109, ఆగస్టులో 12,092, సెప్టెంబర్‌లో 11,586, అక్టోబర్‌లో 14,737, నవంబర్‌లో 14,602, డిసెంబర్‌లో 6,890, ఈ ఏడాది జనవరిలో 14,182 మంది బస్ టికెట్‌తో పాటు శ్రీవారి శీఘ్ర దర్శన టికెట్లను బుక్ చేసుకున్నారు. తెలంగాణ నుంచి తిరుమల వెళ్లే భక్తుల కోసం గత ఏడాది జులై నుంచి 'బాలాజీ దర్శన్'ను టీఎస్‌ఆర్టీసీ అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుమల వెళ్లేందుకు బస్ టికెట్ బుక్ చేసుకునే సమయంలోనే శ్రీవారి శీఘ్ర దర్శన టికెట్‌ను బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించింది. అందుకోసం టీటీడీతో టీఎస్‌ఆర్టీసీ ఒక ఒప్పందం కుదుర్చుకుంది."బాలాజీ దర్శన్ టికెట్లకు భక్తుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ నెలలో శుభకార్యాలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నాయి. శ్రీవారి దర్శనం కోసం వెళ్లే భక్తులు టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని యాజమాన్యం కోరుతోంది. ప్రయాణ టికెట్‌తో పాటు శ్రీవారి ప్రత్యేక దర్శన టికెట్‌ను సంస్థ అందిస్తోంది. ఈ టికెట్ తో ఎలాంటి ఇబ్బంది లేకుండా సురక్షితంగా ప్రయాణించి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవచ్చు. బాలాలయ మహా సంప్రోక్షణను టీటీడీ వాయిదా వేసినందున.. ఈ నెల 23 నుంచి మార్చి 1 వరకు బ్లాక్ చేసి ఉన్న శీఘ్ర దర్శన టికెట్లను తిరిగి విడుదల చేయడం జరిగింది. భక్తులు లిలిలి.బిబతీబిఞనీనిశ్రీతినివ.తిని వెబ్‌సైట్‌లో టికెట్లను బుక్ చేసుకోగలరు." అని టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనార్ సూచించారు. బాలాజీ దర్శన్ టికెట్లను కనీసం వారం రోజుల ముందుగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

# తెలంగాణా సర్కార్‌కు మళ్లీ ఎదురుదెబ్బ

**హైదరాబాద్ :**

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించడాన్ని ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ప్రభుత్వానికి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో విచారణ సందర్భంగా సీబీఐకి ఇచ్చిన ఆర్డర్‌పై స్టే పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించింది. డివిజన్ బెంచ్ ఉత్తర్వులపై సింగిల్ బెంచ్ విచారణ చేపట్టబోదని స్పష్టం చేసింది. దీంతో, ప్రభుత్వాన్నికి మళ్లీ చుక్కెదురైంది. ఈ క్రమంలో సుప్రీం కోర్టుకే వెళ్లాలని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఇక, ఈ కేసులో హైకోర్టులో ప్రభుత్వానికి తలుపులు మూసుకుపోగా, ఇక సీబీఐనే రంగంలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసును సీబీఐకి అప్పగించాలని తెలంగాణ హైకోర్టు డిసెంబరు 26న ఆదేశాలు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ ప్రభుత్వం డివిజన్ బెంచ్ ను ఆశ్రయించింది. డివిజన్ బెంచ్ కూడా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పునే సమర్థించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ చేసిన అప్పీళ్లు విచారణార్హం కావని సోమవారం (ఫిబ్రవరి 6) తీర్పు చెప్పింది. మళ్లీ ప్రభుత్వం నిన్న సింగిల్ బెంచ్ తీర్పుపై 3 వారాలు స్టే ఇవ్వాలని కోరుతూ లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ పై జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి నిన్న మధ్యాహ్నం విచారణ చేశారు. అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ అప్పీళ్లను డివిజన్ బెంచ్ కొట్టివేసిన వెంటనే తమకు ఫైల్స్ అప్పగించాలని సీఎస్‌కు సీబీఐ జాయింట్ డైరెక్టర్ లేఖ రాశారని తెలిపారు. దీన్ని బట్టి సీబీఐ అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని అన్నారు. కోర్టుకు ఉన్న విశేష అధికారాలు ఉపయోగించి ఒక వారం రోజులు తీర్పుపై స్టే ఇవ్వాలని ఏజీ కోరారు. తమకు సీబీఐ నుంచి ఒత్తిడి ఉందని తెలపగా, కోర్టు దాన్ని



నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కేవలం సుప్రీంకోర్టులో స్టే కోసం ప్రయత్నించాలని హైకోర్టులో రిట్ పిటిషన్ విషయంలో జడ్జిమెంట్ ఇచ్చాక, రివ్యూ గానీ, దానిపై స్టే గానీ ఇచ్చే ప్రసక్తే లేదని కోర్టు తేల్చి చెప్పింది. బీజేపీ, నిందితుల తరపున సీనియర్ న్యాయవాదులు జే.ప్రభాకర్, ఎల్ రవిచందర్, మయూర్ రెడ్డిలు వాదనలు వినిపిస్తూ విచారణార్హం లేని అప్పీళ్లను కోర్టు కొట్టివేసిన తర్వాత సింగిల్ బెంచ్ వద్దకు రావడం సరికాదని అన్నారు. కేంద్రం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ డివిజన్ బెంచ్ మౌఖిక సూచనలను మేరకు ఇప్పటివరకూ ఫైల్స్ ను సీబీఐ తీసుకోలేదని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. విలీన సిద్ధాంతం ప్రకారం సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీలు దాఖలు చేసినప్పుడు అది ఒకే కేసు అవుతుందని, అలాంటప్పుడు సింగిల్ జడ్జి వద్ద ఎలా దరఖాస్తు చేస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై సీజేని అడిగి చెప్పాలని ఏజీకి సూచిస్తూ విచారణను బుధవారానికి వాయిదా వేశారు.తొలుత సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్‌లో రిట్ అప్పీలు వాదనల సందర్భంగా కొంత వెసులుబాటు కల్పించారు. రిట్ అప్పీల్ హియరింగ్ అయ్యే వరకూ, ఫైల్స్ విషయంలో ఒత్తిడి చేయొద్దని కాస్త సంయమనం పాటించాలని కేంద్ర ప్రభుత్వానికి చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సూచించారు. ఆ వెసులుబాటు మేరకు రిట్ అప్పీలు డిస్పోజ్ అయ్యే వరకూ సీబీఐ జోక్యం చేసుకోలేదు. రిట్ అప్పీలు డిస్మిస్ అయ్యాక సింగిల్ బెంచ్ ఆదేశాలే అమలవుతాయి కాబట్టి, ఇకపై సీబీఐ జోక్యం చేసుకొనే అధికారం ఉంది.హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. వచ్చే వారంలో విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. స్టేటస్ కో ఇవ్వడానికి సుప్రీంకోర్టులోని సీజేఐ ధర్మాసనం నిరాకరించింది. కేసులో మెరిట్స్ ఉంటే హై కోర్ట్ తీర్పును రివర్స్ చేస్తామన్న సీజేఐ చంద్రచూడ్ చెప్పారు. 17వ తేదీన విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకారం తెలిపింది. సుప్రీంకోర్టులో తెలంగాణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లుత్రా వాదనలు వినిపించారు.

# మార్చి 31న రామయ్య కళ్యాణం

**భద్రాద్రి :**

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో సీతారాముల కల్యాణ తేదీని ఆలయ అధికారులు వెల్లడించారు. మార్చి 30న కల్యాణ క్రతువు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం మార్చి 31న పట్టాభిషేకం కార్యక్రమం ఉంటుంది. మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలిపే వేడుక, వసంతోత్సవం, డోలోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్సవాలు, కల్యాణం, పట్టాభిషేకాన్ని భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు తలమునకలయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ ఏడాది రాము వారి కల్యాణానికి 150 క్వింటాళ్లకు పైగా బియ్యం, ఒక క్వింటాకు పైగా ముత్యాలతో తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు. గోదావరి, గంగాధర, శ్వేత పుష్కరిణి, నర్మద, పూరిలోని సముద్రం తీర్థాన్ని తూర్పు దిక్కు నుంచి తీసుకురానున్నారు.గోపీ తలాబ్, పుష్కర్, చంద్రభాగ జలాన్ని పాత్రల్లో తేవాల్సి ఉంది. ఉత్తరంలోని గంగ, యమున, సరస్వతి, సరయు, గోమతి నదులను గుర్తించారు. దక్షిణంలోని కావేరి, తామ్రపర్ణి, పినాకిని, కపిల తీర్థం, తిరుమల స్వామి పుష్కరిణి, పద్మ పుష్కరిణి, అనంత పుష్కరిణి, కల్యాణ పుష్కరిణి, ఇంద్ర పుష్కరిణి, శ్రీరామ పుష్కరిణి వంటి చోట్లకు వెళ్లనున్నారు.ముత్యాల తలంబ్రాలను ముఖ్యమంత్రి తీసుకొచ్చే సంప్రదాయం ఉన్నందున.. ఆహ్వాన పత్రికలను సిద్ధం చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. పట్టు వస్త్రాలకు అధికారిక లాంఛనాల మొత్తాన్ని పెంచాలన్నారు. అయితే.. ఎవరెవర్ని ఆహ్వానించాలన్నది త్వరలో స్పష్టత వస్తుంది.

# ఓడేడ్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

**కమాన్ పూర్**

ముత్తారంమండలంలోని ఓడేడ్ గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నూతన కాంగ్రెస్ కమిటీని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాసరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు రజాక్, రత్న రవి,దాసరి పురుషోత్తం,పోలం కిరణ్, ప్రధాన కార్యదర్శి సముద్రాల సాయి కుమార్, కోశాధికారి అల్లాడి రాజు, ప్రచార కార్యదర్శి చేరాల వెంకటయ్య, సహాయ కార్యదర్శి బందారపు నారాయణ,కార్యవర్గ సభ్యులు అనుము రాజయ్య,సోమారపు రవి,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్ అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాసరి పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు రత్న నాగరాజు,నరాల అశోక్, బిసి సెల్ అధ్యక్షుడిగా నరెడ్ల సదానందం, ఉపాధ్యక్షులు దేవునూరి సదయ్య,రామగిరి కిరణ్ చారి,ప్రధాన కార్యదర్శి మారేడుగొండ మల్లయ్య,సహాయ కార్యదర్శి గట్టు రాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ అధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రత్న శంకర్, ఉపాధ్యక్షుడిగా కల్వల మొగిళి, ప్రధాన కార్యదర్శి రత్న సంతు, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లాడి గోపాల్ రావు, ఉపాధ్యక్షులు కట్ల ముక్తేశ్వర చారీ, ప్రధాన కార్యదర్శి సుధాడి సంపత్ రావు ఓడేడ్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి దాసరి పవన్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు s తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేని అడ్డుకున్న గ్రామస్థులు

**యాదాద్రి భువనగిరి**

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని రీజినల్ రింగ్ రోడ్డు నిర్వాసితులు అడ్డుకున్నారు. దాంతో రాయగిరి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు బాధితులు మధ్య తోపులాట జరిగింది. భువనగరి మండలం రాయగిరి గ్రామంలో వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకునేందుకు వెళుతుండగా రాయగిరి గ్రామనికి చెందిన త్రిబుల్ ఆర్ బాధితులు ఎమ్మెల్యేను అడ్డుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో త్రిబుల్ ఆర్ బాధితులకు పోలీసులు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్నాం. మాకు మద్దతు తెలపాలని అడుగుతుండగా సంఘటన జరిగింది.

## దొంగల హల్ చల్

**నిర్మల్**

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్లోని పలు వస్త్ర దుకాణాలతో పాటు మెడికల్ షాపు, సెల్ పాయింట్ షాపులలో దొంగలు హల్ చల్ సృష్టించారు. తాళం వేసి ఉన్న పలు దుకాణాలను టార్గెట్ చేసి తాళం పగలగొట్టి లోపల ఉన్న సామాగ్రిని ఎత్తుకెళ్లారు. దీనితో పాటు పాత బస్టాండ్ లో గల ఇండియా వన్ ఏటీమ్ ను సైతం ధ్వంసం చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

## ఫార్మా పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని లీయో ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు దట్టమైన పొగలతో ఎగిసిపడ్డాయి. మంటలో కొంతమంది కార్మికులు చిక్కుకున్నట్లు సమాచారం. కొంతమంది బయటకు పరుగులు పెట్టారు. ఫార్మా కంపెనీలో భారీగా నిలువున్న కెమికల్ భారీ పేలుళ్లతో మంటలు చెలరేగాయి. ఘటనా స్థలంకి చేరుకున్న నాలుగు ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పారు. ఘటనలో కొంతమందికి గాయాలు అయ్యాయి.

## నారాయణ, చైతన్య కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్**

తెలంగాణలో ఉన్న నారాయణ, చైతన్య స్కూళ్లు, కాలేజీల పరిస్థితి ఏంటని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. బుధవారం నాడు అయన సభలో మాట్లాడారు. ఆ కాలేజీలో ప్లే గ్రౌండ్ ఉండదు. ప్రభుత్వ నిబంధనలు ఏవీ అమలు కావు. కానీ, లక్షల లక్షల ఫీజులు వసూలు చేస్తారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన నిబంధనలు తీసుకోవాలని అన్నారు.

## అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**విజయవాడ**

ఏపీ అప్పులు, వడ్డీల చెల్లింపులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేసారు. ఏపీ అప్పు రూ.4.42 లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక (అప్పుల) మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఏపీ అప్పు కేవలం రూ.1.35 లక్షల కోట్లు మాత్రమే అని ప్రకటించారు. వివిధ కార్పొరేషన్ లు, తదితరాల ద్వారా చేసిన అప్పులతో కలిపి దాదాపు రూ.10 లక్షల కోట్లు ఉంటుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఇన్ని అప్పులు చేస్తున్నా ప్రతి నెల ఒకటో తేదీకి ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. పెన్షన్ చెల్లింపు కూడా ప్రతి నెల సక్రమంగా చెల్లించకపోవడంతో పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఏపీ అప్పులు, వడ్డీల చెల్లింపులపై నిజా నిజాలు వెల్లడించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## బీఆరెస్ నేతల ఘర్షణ

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా పరిధిలోని.. చింతలపాలెం మండలం, తమ్మారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గత కొంతకాలంగా.. బీఆరెస్ పార్టీ స్థానిక సర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపిటీసీ మోహన్ రెడ్డి రెండు వర్గాలుగా చీలిపోయారు. తాజాగా.. తిరుపతమ్మ జాతర సందర్బంగా.. అమ్మ వారి ఊరేగింపు లో ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఒకరికి కత్తి పోట్లు తగిలాయి. పలువురికి గాయాలు అయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని, క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. గ్రామనీలో గొడవలు గాకుండా చూస్తున్నారు. గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దూషించడమే వైకాపా లక్ష్యం

**మదనపల్లె**

వైసిపి చేపట్టిన అభివృద్ధి ఏమీలేక మంత్రులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మై ఫోర్స్ మహేష్ ఆరోపించార ు.అన్నమయ్య జిల్లా మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

# రెండేళ్ల తర్వాత మళ్లీ మేరీమాత తిరునాళ్లు

**విజయవాడ :**

ప్రతి ఏటా ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో గుణదల మేరీ మాత ఉత్సవాలు నిర్వాహించటం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది సైతం ఉత్సవాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని విజయవాడ కేథలిక్ పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్న ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు రానున్నారని వారికి అన్ని ఏర్పాట్లు సర్వ సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మేరీమాత ఉత్సవాలు సమిష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు దివ్య సత్య ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని చెప్పారు. బిషప్ గ్రాసి పాఠశాల ద్వారా కొండ పైకి చేరుకుని మేరీమాతను దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకోవచ్చని తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు గుణదల పుణ్యక్షేత్రం నిర్వాహకులు, ఉత్సవ నిర్వాహకులు ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తెలిపారు. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారత దేశం నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు రానున్నారని చెప్పారు.పవిత్ర గుణదల మాత మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ పరంగా అన్ని భద్రత చర్యలు చేపట్టామని డిసిపి విశాల్ గున్ని తెలిపారు. మేరీ మాత మహోత్సవ ప్రాంగణాన్ని, డిసిపి విశాల్ గున్ని పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి భక్తులకు భద్రతా విషయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మేరీ మాత మహోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న క్రమంలో పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్టు చెప్పారు. మూడు రోజుల పాటు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని అన్నారు. కోల్ కత్తా జాతీయ రహదారికి దగ్గరలోనే గుణదల కొండ ప్రాంతం ఉండటంతో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.బ్రిటిష్ ప్రభుత్వం 1924లో గుణదలలో సెయింట్ జోసఫ్ ఇనిస్టిట్యూట్ పేరుతో అనాథ శరణాలయం ఏర్పాటు చేసింది. ఇనిస్టిట్యూట్ కు డైరెక్టర్‌గా ఇటలీకి చెందిన ఫాదర్ పి. అర్లాటి ని నియమిం చారు. ఆయనే గుణదల కొండపై చిన్న మేరీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో మేరీమాత గుడికి అంకురార్పణ జరిగింది. అప్పటి నుండి మేరిమాత ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున రావటం ఆరంభం అయ్యింది. 1933లో ఫాదర్ అర్లాటి చేతులు మీదగా గుణదల కొండ శిఖరం పైన శిలువ ను ప్రతిష్ఠించారు. 1947లో విజయవాడ నగరంలో స్థిరపడిన తమిళనాడుకు చెందిన కథోలికులు, ఫాదర్ అర్లాటి ఆధ్వర్యంలో కొండ పైన ఆరోగ్యమాత విగ్రహాన్ని నెలకొల్పారు. గుహ ప్రాంగణంలో విశాలమైన దివ్య బలిపీఠాన్ని నిర్మించారు.1946 నుండి తిరునాళ్ళు ఘనంగా జరుగుతున్నాయి. 1948లో కలరా ప్రబలటంతో తిరునాళ్ళు నిర్వహించలేదు.. ఆ తరువాత ఇటీవల మరో సారి కరోనా కారణంగా గుణదల మాత ఉత్సవాలను రద్దు చేయాల్సి వచ్చింది.

# కాజీపేట ఫ్యాక్టరీ పనులు వేగం

**వరంగల్ :**

కాజీపేటకు మంజూరు కావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం ఎగ్గొట్టిందని రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతున్న సమయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా రైల్వేకు కోచ్ ఫ్యాక్టరీలు చాలా ప్రాంతాల్లో ఉన్నాయి. కానీ గూడ్సు వ్యాగన్ల తయారీకి ప్రభుత్వరంగ కేంద్రం ఒక్కటే ఉంది. కాగా కాజీపేటలో వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటైతే ప్రభుత్వ పరంగా రెండో యూనిట్ అవుతుంది. రైల్వే సొంత యూనిట్‌గా మారుతుంది.ప్రస్తుతం కాజీపేటకు మంజూరై పనులు ప్రారంభించుకున్న పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ (పీఓహెచ్) స్థాయి పెంచి వ్యాగన్ల తయారీ యూనిట్‌గా మార్చాలని నిర్ణయించింది. వర్క్‌షాప్ అంచనా వ్యయం రూ.269 కోట్లు కాగా, తాజా నిర్ణయంతో దానిని రూ.521 కోట్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన వార్షిక బడ్జెట్‌లో దీని ఊసు లేకపోవటం గమనార్హం. దీంతో బడ్జెట్ తయారీ తర్వాత కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్ తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీనికి సంబంధించిన కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు గూడ్స్ రైళ్లకు సంబంధించిన వ్యాగన్ల తయారీ యూనిట్ ఏర్పాటుకు రైల్వే బోర్డు చర్యలు ప్రారంభించిందని ఓ సీనియర్ రైల్వే అధికారి 'సాక్షి'తో చెప్పారు. కాజీపేటకు 1980లలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరైంది. దాని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న సమయంలో నాటి ప్రధాని ఇందిర హత్య జరిగింది. అప్పుడే సిక్కులపై ప్రతీకార దాడులు తీవ్రం కావటంతో పంజాబ్‌లో పరిస్థితి చేయిదాటింది. సిక్కులను చల్లార్చే క్రమంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌లోని కపుర్తలాకు తరలించే నిర్ణయం తీసుకున్నారు .అప్పటినుంచి ఈ డిమాండ్ పెండింగులో ఉండిపోయింది. రాష్ట్ర విభజన సమ యంలో దాని ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు కమిటీ వేస్తామన్న కేంద్రం ఆ మేరకు కమిటీ వేసింది. కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదన్న ఆ కమిటీ అభిప్రాయం మేరకు కాజీపేటకు పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ మంజూరు చేశారు. ఇది వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. పవర్ మెక్?టైకిషా జేవీ అన్న సంస్థ కాజీపేట పీఓహెచ్ టెండర్ దక్కించుకున్న విషయం తెలిసిందే. దానికి కావాల్సిన 160 ఎకరాల భూమికి గాను ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం 150 ఎకరాలను రైల్వేకు అందజేసింది. దీంతో అక్కడ వర్క్‌షాప్ ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర బడ్జెట్‌లో దానికి రూ.160 కోట్లు కేటాయించారు.

# రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయండి

**మంథని :**

పెద్దపల్లి నుండి కాటారం వరకు రోడ్డు మరమ్మతులు చేస్తూ రహదారి లోని గ్రామాల సరిహద్దుల్లో నాలుగు లైన్ల రోడ్డు, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్ల కు నిధులు మంజూరు చేయాలని రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ ని పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మర్యాద పూర్వకంగా కలిసి పెద్దపల్లి నుండి కాటారం రహదారి మరమ్మతులు చేస్తూ, రహదారిలోని గ్రామాల సరిహద్దుల్లో నాలుగు లైన్ల రోడ్డు, డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్ల కు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ రోడ్డు ముఖ్యమైన రహదారి అని రాజీవ్ రహదారి ఎస్హెచ్-1 టూ నేషనల్ హైవే 353సి సిరోంచ-ఆత్మకూరు లను కలుపుతుందని



,ఈ రహదారి తెలంగాణ ప్రభుత్వం లో ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం వైపు వెళు ్తందని తెలిపారు.ఈ రహదారి రెండు పెద్ద ప్రారిశ్రామిక ప్రాంతాలైన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాను కలుపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి చతిస్గడ్ రాష్ట్రం వయా కాళేశ్వరం బ్రిడ్జి సిరించ వద్ద కలుపుతుందని, ఈ రహదారి సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్స్ లకు ఉపయోగపడుతుంది అని మంత్రి కి వివరించారు. డి ఎం ఎఫ్ టి నిధులు 124 కోట్ల రూపాయల తో మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని ఆయన కోరారు.

# కంటి వెలుగును ప్రశంసించిన ఎంఐఎం ఎమ్మెల్యేలు

**హైదరాబాద్**

బుధవారం నాడు శాసనభ ప్రాంగణంలో ఆర్థిక,వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీష్ రావు ఎం ఐ ఎం శాసన సభ్యులు అక్బరుద్దీన్, పాషా ఖాద్రి,ముంతాజ్ ఖాన్ లను అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు స్టాల్ ల వద్దకు స్వయంగా దగ్గర ఉండి తీసుకువచ్చి కంటీ పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా కంటి



వెలుగు ప్రాముఖ్యతను వివరించారు. కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా ఉందని ఎం ఐ ఎం శాసన సభ్యులు అన్నారు. ఈ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ది కలిగించే అవకాశం ఉందని ఏం ఐ ఎం ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసన సభ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమంను ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్ ను, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వాన్ని ఎం ఐ ఎం ఎమ్మెల్యేలు అభినందించారు.

## గ్రేటర్ మంత్రులకు బీజేపీ కార్పోరేటర్ల అల్టిమేటం

**హైదరాబాద్**

గ్రేటర్ మంత్రులకు బిజెపి కార్పోరేటర్లు అల్టిమేటం. ఇచ్చారు. మునిసిపల్ భేటీలకు అడుగు పెట్టాలంటే బడ్జెట్ లో ప్రతిపాదించిన నిధులన్ని తీసుకు రావాలని అన్నారు. 3 వేల కోట్లకు ప్రతి పాదనలు పంపితే కేవలం 30 కోట్ల ముష్టి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన అభివృద్ధి పనులన్నీ బల్దియాపై రుద్ది జీహెచ్ ఎంసి ని అప్పుల కుప్పగా మార్చారు. ఈ మూడేళ్ళ కాలంలో 5వేల 200 కోట్లు అప్పు చేసింది జీహెచ్ఎంసి. దానికి రోజుకి కోటి 25 లక్షల రూపాయలు వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. బడ్జెట్ లో 3 వేల కోట్లు కేటాయించకపోతే రేపు అసెంబ్లీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు

## సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో చోరీ

**తిరుపతి**

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవ ర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో స్వామి ప్రధాన గర్భగుడిలో ఉన్న మూడు హుండీల లో చోరీ జరిగిన సంఘటన చోటుచేసు కుంది.పూజ కోసం ప్రధాన అర్చకులు రావడం చూసి చోరీ జరిగిన విషయా న్ని పాకాల పోలీసులకు సమాచారాన్ని అందజేశా రు.విషయం తెలుసుకున్న పాకాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.అనంతరం తిరుప తి డివిజన్ క్లూస్ టీం చోరీ జరిగిన సం ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ఫింగర్ ప్రింట్ లు సేకరించారు.గుడిలో ఉన్న సీసీ కెమెరాలను ఇనుప రాడ్లతో ధ్వంసం చేసి,అనంతరం మూడు హుం డీలను పగలగొట్టి సుమారు అరవై వేల రూపాయలు నగదు చోరీ చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు.

## రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన జడ్పీ చైర్మన్

**ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కాన్ఫరెన్స్ హాల్లో చైర్మన్ జగదీష్ మీడియాతో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష తీరును అయన ఖండించారు. రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సహనానికి ఒక హద్దు ఉంటుందని హద్దు మీరి ప్రవర్తిస్తే తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ప్రగతి భవన్ డైనమేట్లతో పేల్చాలని రేవంత్ రెడ్డి మావోయిస్టు పార్టీకి డైరెక్షన్ ఇస్తున్నట్లు మాట్లాడారని దీనిపై మావోయిస్టులు రేవంత్ రెడ్డి డైరెక్షన్ పై స్పష్టత ఇవ్వాలి. ప్రగతి భవన్ వేల్చేస్తానన్న రేవంత్ రెడ్డికి జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

చంద్రబాబు ఏజెంట్ల వ్యవహరిస్తూ బయటి నుంచి మనుషులను తీసుకువచ్చి విహారయాత్ర చేస్తున్నాడు. ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సీతక్క రేవంత్ కు చెప్పలేదని ప్రశ్నించారు. దళిత బందులో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు ఇప్పించుకున్నది అబద్దమా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీలో చేరుతానని నమ్మిస్తూ రేవంత్ రెడ్డికి పాదయాత్రకు హారతి ఎలా ఇస్తారని నిలదీశారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. బుధవారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఏపి అధికార భాష సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, తెలంగాణ తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గోని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం వీరికి రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన తెలంగాణ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గోనడం చాలా సంతోషంగా ఉందన్నారు.. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, శ్రీనివాసుడి కృపా, కటాక్షాలు భారతదేశంపై ఎల్లవేళలా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు చెప్పారు.. భవిష్యత్తులో ఆంధ్ర కూడా తెలంగాణా రాష్ట్రం లాగా అభివృద్ధిలో దూసుకుని వెళ్ళే విధంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని, ఆంధ్రలో బిఆర్ఎస్ పార్టి బలోపేతం చేందే విధంగా ఆశీస్సులు ఇవ్వాలని స్వామి వారిని ప్రార్ధించినట్లు పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు..

## విశ్వనగరం అంటే జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ యేనా?

**హైదరాబాద్**

జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ లే విశ్వనగరమా అని బీజేపీ నేత కూన శ్రీశైలం యాదవ్ ప్రశ్నించారు. ఒక్కసారి మా కుత్బుల్లాపూర్ కి వచ్చి చూడు మిస్టర్ కేటీఆర్. కుత్బుల్లాపూర్ సమస్యలు పట్టించుకోని దద్దమ్మ ఎమ్మెల్యే... అసెంబ్లీ లో రాష్ట్రాన్ని తానే నడిపిస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నాడని మండిపడ్డారు. అసెంబ్లీలో స్థానిక సమస్యల గురించి మాట్లాడే దమ్ము లేని ఎమ్మెల్యే ఉండడం కుత్బుల్లాపూర్ ప్రజల దురదృష్టకరమని అయన అన్నారు.

# ఎగువ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం తో రాయలసీమకు తీవ్ర అన్యాయం

**కడప**



తుంగభద్ర డ్యామ్ పై భాగంలో ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి బిజెపి ప్రభుత్వం 5,300 కోట్ల నిధులను విడుదల చేసి రాయలసీమ రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని కడప జిల్లా అఖిలపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు... బుధవారము కడప ప్రెస్క్లబ్లో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం-రాయలసీమ నీటి సమస్యలు అంశం పైన ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షతన రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కన్వీనర్ దేవగుడి చంద్రమౌళీశ్వర్ రెడ్డి ,సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, లోక్సత్తా పార్టీ నాయకులు కృష్ణయ్య, బిఎస్పి పార్టీ నాయకులు గుర్రప్ప ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ లు మాట్లాడారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఆ రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఎగువ భద్ర ప్రాజెక్టుకు 5300 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని... పై భాగంలో ఈ ప్రాజెక్టు నిర్మించడం వల్ల దిగువ ప్రాంతంలో ఉన్న రాయలసీమ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ.... ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాయలసీమ రైతుల నోట్లో దుమ్ము కొడుతూ కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి సర్కార్ కుట్రలు పడుతుందని అన్నారు. ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మిస్తే తుంగభద్ర డ్యామ్ దిగువ భాగం లో ఉన్న ఎల్.ఎల్.సి.,హెచ్.ఎల్.సి, రాజోలు బండ డైవర్షన్ స్కీమ్ పోతిరెడ్డిపాడు మొదలగు వాటికి నీరు అందక ఈ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అంశం పైన జగన్ సర్కార్ స్పందించకుండా కాలయాపన చేస్తుందని, తక్షణం ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు.. రాయలసీమ ప్రాంతంలో ఉండే ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు... ఈ అంశంపై ఈనెల 12వ తారీఖున అఖిలపక్షం ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు..ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు బాదుల్లా ,డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బందెల ఓబయ్య ,డిడికేఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు జయన్న, శంకర్ రెడ్డి ,యానాదయ్య, శేఖర్ రెడ్డి సావంత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీల సమస్యలు పరిష్కరించండి

**కడప**



కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షేహజాది ని స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలవుద్దీన్ కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ రాజకీయంగా, సామాజికంగా తాము ఎంతో వెనుక ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ ముస్లిం మైనారిటీల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు మైనారిటీల సంక్షేమానికి కృషి చేసి తమ వర్గాల అభ్యున్నతి చేయూత నివ్వాలన్నారు ముఖ్యంగా కడప నగరంలోని హజ్ హౌస్ ను పరిశుభ్రం చేసి మనుగడ లోకి తీసుకొని రావాలని కోరారు ఈ సందర్భంగా కమిషనర్ సయ్యద్ షేహజాది మాట్లాడుతూ మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్థామని చెప్పారు

# ఆరోగ్య కేంద్రాలలో విజిలెన్స్ తనిఖీలు

**తిరుపతి**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె ఈశ్వర రెడ్డి ఆధ్వర్యం లో అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి బుధవారం నాడు ఉదయం నుండి పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తిరుపతి, పిహెచ్సి కె.వి.బి.పురం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సూళ్ళూరుపేట, పిహెచ్సి తుంబకుప్పం, బంగారుపాలెం మండలం యందు తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన సూచనల ప్రకారం రోగులకు చికిత్స జరుగుతుంగా, తగిన వసతులు, వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటున్నారా, రోగులకు వైద్య పరిక్షలు నిర్వహణ మరియు మందులు తగినంతగా ఉన్నాయా అనే విషయాలపై తనిఖీలు లు నిర్వహించారు. అలాగే ఆర్బికే కేంద్రాల మీద, సంక్షేమ వసతి గృహాల మీద, ఆరోగ్య కేంద్రాల మీద, ప్రభుత్వ పథకాల అమలు మీద నిరంతరం పరిశీలన కొనసాగుతూనే ఉంటుంది అని చెప్పారు.

# మేకపాటికి గుండెపోటు,..క్షేమమంటూ వీడియో

**నెల్లూరు :**

నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి గుండెపోటు వచ్చింది. ఆయనను నెల్లూరు నగరంలోని అపోలో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయనకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చికిత్స కొనసాగుతోంది.గుండె పోటుతో నెల్లూరు అపోలో ఆస్పత్రిలో చేరిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.. తన అభిమానులకోసం ఓ వీడియో విడుదల చేశారు. గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారని, తనకు మెరుగైన వైద్యం అందించారని, తాను బాగానే ఉన్నానని, అయితే డాక్టర్ల సలహా మేరకు చెన్నై వెళ్తున్నట్టు చెప్పారు. గుండె పోటుతో నెల్లూరు అపోలో ఆస్పత్రిలో చేరిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని చెన్నై అపోలోకి తరలించారు. ఆయన గుండెలో రెండు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు గుర్తించారు. గుండెపోటు రావడంతో ఆయన్ను వెంటనే నెల్లూరు అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించారు. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వయసు 66 సంవత్సరాలు. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డికి ఆయన స్వయానా సోదరుడు. చంద్రశేఖర్ రెడ్డికి భార్య రచనా రెడ్డి, కుమార్తె ప్రేమితా రెడ్డి ఉన్నారు. ఇటీవలే ఆయన శాంతి కుమారిని రెండో వివాహం చేసుకున్నారు. అయితే శివచరణ్ రెడ్డి అనే యువకుడు ఇటీవల తాను చంద్రశేఖర్ రెడ్డి కుమారుడినేనంటూ మీడియాకెక్కడంతో ఆ వ్యవహారం లైమ్ లైట్లోకి వచ్చింది.చంద్రశేఖర్ రెడ్డికి కరోనా సోకడంతో గతేడాది ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆ తర్వాత కోలుకున్న ఆయన తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్నారు. మేకపాటి గౌతమ్ రెడ్డితో ఆయనకు మంచి అనుబంధం ఉంది. బాబాయ్, అబ్బాయ్ తరచూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చిస్తుండేవారు. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఈసారి పార్టీ టికెట్ కోసం గట్టి కాంపిటీషన్ ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. స్థానిక నాయకులు చాలామంది ఆయనకు వ్యతిరేకంగా మారారు. అయితే ఆయన వారందరినీ కాదని సొంత బలగాన్ని పెంచుకుంటున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. ఇటీవల ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త విషయంలో ఆయన పార్టీపై రుసరుసలాడారు. ఉదయగిరి కోఆర్డినేటర్ గా ఉన్న కొడవలూరు ధనుంజయ్ రెడ్డిని వెంటనే తొలగించాలన్నారు. ఎట్టకేలకు ఆయన అభ్యర్థన మన్నించి కొత్త సమన్వయకర్తను నియమించారు. కొడవలూరి స్థానంలో మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డిని పార్టీ నియమించింది. ఆనం రామనారాయణ రెడ్డికి కుడి భుజంగా ఉన్న మెట్టుకూరుకి ఉదయగిరి కోఆర్డినేటర్ స్థానాన్ని ఇచ్చి అటు ఆనం వర్గంలోనూ కలకలం రేపారు సీఎం జగన్.

# సంక్రాంతి జరుపుకోని ఆదివాసీయులు

సంస్కృతి,సంప్రదాయాలు,సనాతన ఆచారాలకు పట్టు గొమ్మలు గిరిజన పల్లెలు. మన్యంలో జరిగే ప్రతీ పండుగకూ ఒక ప్రత్యేకత ఉంటుంది. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో విత్తనాల పండుగ సందడి నెలకొంది.సంక్రాంతిని జరుపుకొని గిరిజనులు ఈ విత్తనాల పండుగనే సంక్రాంతిగా కొనసాగించడం ఈ గిరిజనుల అనాదిగా వస్తున్న సాం ప్రదాయం.విత్తనాల పండుగలో సంకు దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించ డం అరుదైన ఘట్టం.అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని మన్యం వాసుల కు మాత్రం సంక్రాంతి సందడి విత్తనాల పండుగలో కనిపిస్తుంది. ఈ ఏజెన్సీ ప్రాంతంలోని పివిటిజి తెగ ఆదివాసీల్లో వింత వింత ఆచారాలు ఉంటాయి.ఒక ఆచారమే సంక్రాంతిని పుష్యమాసంలో జరుపుకోవడం .వ్యవసాయ దారులు ఎలా అయితే తమ పంట చేతికి వచ్చే సమయంలో మకర సంక్రాంతి పండ గని జరుపుకుంటారో అలానే మన్యం వాసులు తమ పంట చేతికందే సమ యంలో ఈ విత్తనాల పండుగ'ను జరుపుకుంటారు. తాము పండించిన పంటల్లో చోడిరాగులు, రాజ్మా, సామ లు, ధాన్యం నాలుగు రకాలతో ప్రతి ఇంటి నుంచి కొద్దికొద్దిగా సేకరించి కొంత భాగం నైవేద్యంగా సంకుదేవునికి సమర్పించి, మరో సగం శంకు దేవుని సన్నిధిలో విత్తనాలు ఉంచి నాలుగు రోజులపాటు పూజలు నిర్వహిస్తారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు పోడు వ్యవసాయమే జీవనాధారం. అలా పండించిన పంటల సాయంతోనే వారు జీవనం సాగిస్తుంటారు.ఈ వ్యవసాయం సక్రమంగా సాగి, పంట చేతికి రావడానికి వారు వనదేవతలను ఆరాధించడం సంప్రదాయం. ఇందులో భాగంగా సంకుదేవునికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.ప్రతీ ఏటా ఫిబ్రవరి 15వ తేదీలోగా ఈ పండుగను నిర్వహించు కోవడం వీరి ఆనవాయితీగా కొనసా గిస్తున్నారు.

# 25 బేసిస్ పాయింట్లు పెరిగిన రెపో రేటు

**ముంబై :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖీఃఎ), రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50%కు చేర్చింది, స్నేహపూర్వక విధానాన్ని ఉపసంహరించుకునే వైఖరిని కంటిన్యూ చేసింది. మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే ప్రస్తుత రేట్ల పెంపు జరిగిందిఓఖఅలోని ఆరుగురు సభ్యుల్లో నలుగురు రేట్ల పెంపునకే మొగ్గు చూపారు. అంటే, వడ్డీ రేట్ల విషయంలో 'ఆర్బీఐ స్నేహపూర్వక విధానాన్ని తగ్గించుకోవడం' కొనసాగించాలని మెజారిటీ సభ్యులు నిర్ణయించారు. తద్వారా, వృద్ధికి మద్దతు ఇస్తూనే ద్రవ్యోల్బణాన్ని కూడా లక్షిత పరిమితిలో ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమేనన్న సంకేతం ఇచ్చింది. అంటే, ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే వరకు వడ్డీ రేట్ల పెంపు కొనసాగుతుందన్న వైఖరిని ప్రదర్శించింది.ప్రధాన ద్రవ్యోల్బణం స్థిరంగానే ఉంది. 2023-24లో ద్రవ్యోల్బణం తగ్గుతుందని అంచనా వేసినప్పటికీ, అది 4% లక్ష్యం పైనే ఉండే అవకాశం ఉంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్ అస్థిరతలు కారుమబ్బుల్లా కమ్ముకున్నాయి. దీనివల్ల భవిష్యత్ ద్రవ్యోల్బణ చిత్రం స్పష్టంగా లేదు. కాబట్టి, ద్రవ్యోల్బణ దృక్పథంపై జాగ్రత్తను ఆర్బీఐ కొనసాగిస్తుంది. 2023-24 చివరి నాటికి ద్రవ్యోల్బణం సగటున 5.6% ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది. అయితే, పాలసీ రెపో రేటు ఇప్పటికే 6.50%కు చేరింది.2022-23 మూడు ఁ నాలుగు త్రైమాసికాల సమాచారం ప్రకారం, భారతదేశంలో ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా ఉన్నాయి. రబీలో అధిక ఉత్పత్తి వల్ల వ్యవసాయం ఁ గ్రామీణ డిమాండ్ అవకాశాలు పెరిగాయి. కాంటాక్ట్-ఇంటెన్సివ్ రంగాలు పుంజుకుంటే పట్టణ వినియోగం బలంగా పెరుగుతుంది. ప్రభుత్వం చేస్తున్న మూలధన వ్యయాలు పెట్టుబడి కార్యకలాపాలను బలపరుస్తాయి. 2023-24 కోసం వాస్తవ ఉఆఖ వృద్ధి 6.4%గా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది. ఖి1లో 7.8%; ఖి2లో 6.2%; ఖి3లో 6.0%; ఖి4లో 5.8%గా ఉంటుందని లెక్కగట్టింది.ఏప్రిల్ 2022తో పోలిస్తే తక్కువ ఆర్డర్స్ ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థలో మిగులు ద్రవ్యత ఉంది. భవిష్యత్లో, ప్రభుత్వం నుంచి భారీ వ్యయాలు, ఫారెక్స్ ఇన్ఫ్లోస్ వల్ల లిక్విడిటీ పెరిగే అవకాశం ఉంది. 2022-23 ప్రథమార్థంలో కరెంట్ ఖాతా లోటు (అంఆ) ఉఆఖలో 3.3%గా ఉంది. ఖి3 - 2022-23లో పరిస్థితి మెరుగుపడింది. తక్కువ కమోడిటీ ధరల నేపథ్యంలో దిగుమతులు తగ్గాయి, ఫలితంగా వాణిజ్య లోటు తగ్గింది. 2022-23 ద్వితీయార్థంలో అంఆ మోడరేట్గా ఉంటుందని భావిస్తున్నారు.లిక్విడిటీ, మార్కెట్ కార్యకలాపాలను సాధారణ స్థాయికి తీసుకువచ్చే దిశగా, ప్రభుత్వ సెక్యూరిటీల (ఉూవఇ) మార్కెట్లో ట్రేడింగ్ సమయాన్ని ఉదయం 9 గంటట నుంచి సాయంత్రం 5 గంటల వరకు, మహమ్మారి ముందున్న సమయానికి తిరిగి మార్చాలని ఖీఃఎ నిర్ణయించింది. ప్రస్తుతం, ఉూవఇ మార్కెట్ 9:00 ంఓ-3:30 ఖఓ మధ్య పని చేస్తోంది. ఉూవఇబ రుణాలను అనుమతించాలని కూడా సెంట్రల్ బ్యాంక్ ప్రతిపాదించింది, ఇది 'స్పెషల్ రెపోస్' మార్కెట్ను పెంచుతుంది.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కొనసాగుతున్న అరెస్టులు

**న్యూఢిల్లీ :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అధికారులు పంజాబ్ కు చెందిన గౌతమ్ మల్హోత్రాను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన ఓ డిస్టిలరీ కంపెనీ?కి డైరెక్టర్గా గౌతమ్ మల్హోత్రా ఉన్నారు. ఈ కేసులో హైదరాబాద్కు చెందిన ఛార్టెడ్ అకౌంటెంట్ గోరంట్ల బుచ్చిబాబును ఉదయం సీబీఐ అరెస్ట్ చేయగా.. కొన్ని గంటల్లోనే మరొకరిని ఈడీ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. శిరోమణి అకాలీదళ్ మాజీ ఎమ్మెల్యే దీప్ మల్హోత్రా కుమారుడు గౌతమ్ మల్హోత్రా.. పలువురు మద్యం వ్యాపారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో ఆయన ప్రమేయం ఉందని ఈడీ గుర్తించింది. లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటి వరకు సీబీఐ సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్, శరత్ చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లి, దినేష్ అరోరా, బినోయ్ బాబు, అమిత్ అరోరా, గోరంట్ల బుచ్చిబాబులను సీబీఐ, ఈడీ అరెస్ట్ చేసింది. మద్యం కంపెనీలకు,వ్యాపారులకు అనుకూలంగా పాలసీ రూపకల్పన చేసినందుకు గాను 100 కోట్ల ముడుపులను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు విజయ్ నాయర్ ద్వారా ఇచ్చినట్లు నిందితులపై ఆరోపణలున్నాయి. గోవా అసెంబ్లీ ఎన్నికల్లో లిక్కర్ పాలసీ ముడుపులను ఖర్చు చేసినట్లు ఇటీవల సప్లిమెంటరీ చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఈ క్రమంలో వరుసగా అరెస్టులు చేస్తూండటం కేసులో తదుపరి పరిణామాలపై ఆసక్తి ఏర్పడింది. ఈడీ.. ఈ కేసులో నింది తులుగా సమీర్ మహేంద్రును(ఏ1), ఖావో గల్లి రెస్టారెంట్స్ ప్రైవేటు లిమిటెడ్(ఏ2), బబ్లీ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్(ఏ3), ఇండోస్పిరిట్స్(ఏ4), ఇండోస్పిరిట్స్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్(ఏ5), విజయ్ నాయర్(ఏ6), అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్చంద్రారెడ్డి(ఏ7), ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్(ఏ8), అవంతిక కాంట్రాక్టర్స్ లిమిటెడ్(ఏ9), ఆర్గానమిక్స్ ఎకోసిస్టమ్స్ లిమిటెడ్(ఏ10), బినయ్ బాబు(ఏ11), పెర్నాడ్ రికార్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్(ఏ12), అభిషేక్ బోయినపల్లి(ఏ13), అమిత్ అరోడా(ఏ14), కేఎ?సజేఎం స్పిరిట్స్ ఎల్ఎల్పీ(ఏ15), బడ్డీ రిటైల్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఏ16), పాపులర్ స్పిరిట్స్ ప్రైవేటు లిమిటెడ్(ఏ17)లను పేర్కొన్నది. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కవిత పేర్లను నిందితుల జాబితాలో చేర్చకున్నా.. ఈ స్కామ్లో వారి పాత్ర ఉందంటూ ఈడీ తన చార్జిషీట్లో ప్రస్తావించింది. అందుకు సంబంధించి, నిందితుల వాంగ్మూలాల్లో వారి పేర్లున్నట్లు తెలిపింది. ఆప్ నేతల తరపున సౌత్గ్రూ?ప నుంచి రూ. 100 కోట్ల ముడుపులు సేకరించింది విజయ్ నాయరేనని ఈడీ తెలిపింది. సౌత్గ్రూ?ప నిర్వాహకులు తాము చెల్లించిన ముడుపులను తిరిగి రాబట్టేందుకు ఇండోస్పిరిట్స్లో 65 శాతం వాటాలు ఇచ్చారు. ఇండోస్పిరిట్స్ వాటాలను నియంత్రించారు. అరుణ్పిళ్లై, ప్రేమ్రాహుల్ను బినామీలుగా వాడుకున్నారని ఈడీ చెబుతోంది. కవిత సూచన మేరకు అరుణ్ పిళ్లైకి రూ. కోటి ఇచ్చినట్లు ఆమె సన్నిహితుడు వి.శ్రీనివాస్ రావు వాంగ్మూలమిచ్చినట్లు ఈడీ స్పష్టం చేసింది.

# ఇందిరమ్మ స్థలాలు కోల్పోయిన వారి వివరాలు తెలపాలి

**జగిత్యాల :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొరకు గతంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కొరకు ఒక్కో లబ్ధిదారునికి 80 గజాల స్థలాన్ని గత ప్రభుత్వం మంజూరు ఇవ్వగా అందులో బ్లాకులుగా విభజించి, స్థల కేటాయింపు జరపగా కొంతమంది నిర్మాణాలు చేసుకోగా మరి కొంతమంది బేస్మెంట్ వరకు ఇంకొంత మంది స్థలాలను అదేవిధంగా ఉంచుకోవడం జరిగిందని , ఇప్పుడు కొత్తగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల కొరకు కొన్ని బ్లాగులకు సంబంధించిన స్థలాలను సేకరించడం జరిగిందని ఈ స్థల సేకరణలో భాగంగా ఎంత మంది లబ్ధిదారుల స్థలాన్ని సేకరించారని పూర్తి వివరాలు కావాలని స్థానిక తహసీల్దార్ ని అడగగా మా వద్ద ఎటువంటి వివరాలు లేవని,హౌసింగ్ బోర్డు డిఈ వద్ద ఉంటుందని తెలుపడం జరిగిందన్నారు..ఈ విషయం పై హౌసింగ్ బోర్డు డిఈ ని కూడా అడగగా వారు కూడా సమాచారం ఇవ్వడం లేదన్నారు.లబ్ధిదారుల వివరాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం తీసుకున్న బ్లాకుల వివరాలు ,అధికారుల వద్ద ఉన్న పూర్తి స్థాయిలో సమాచారాన్ని ఇప్పించగలరని పట్టణానికి చెందిన 35 వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ కు బుధవారం విజ్ఞప్తి చేశారు..అలాగే మండల రెవెన్యూ అధికారి కి ఫోన్ చేయాలనుకుంటే వారికి అఫీషియల్ నెంబర్ లేకపోవడం వలన వారి పర్సనల్ నెంబర్లు ఫోన్ చేయాల్సి వస్తుందని, అధికారులు మారిన ప్రతిసారి క్రింది స్థాయి అధికారి డిప్యూటీ తాహసిల్దార్ ,రెవెన్యూ అధికారి లకు ఫోన్లు చేస్తే వారు ఫోన్ ఆన్సర్ చేయడం లేదని , ఫోన్ నెంబర్ తెలుసుకోవాలంటే గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలి లేదంటే ఆఫీసుకు వెళ్లి కలిసి తెలుసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడిందన్నారు. వెంటనేఅధికారులకు అఫీషియల్ నెంబర్ అలర్ట్ చేసి సమాచారం అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు జయశ్రీ విజ్ఞప్తి చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా గ్రావెలు తరలింపు



**పెండ్లిమర్రి**

మండలంలో నిబంధనలకు విరుద్ధంగా చిన్న దాసరి పల్లె గంగనపల్లె మాచనూరు గుట్టల నుండి గ్రావెలు నందిమండలం తుమ్మలూరు గ్రామాల పరిధి పాపాగ్ని నది నుండి ఇసుక అక్రమార్కులు తరలిస్తున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని అదే రైతులు పొలాలకైతేనేమి గృహ అవసరాలకు అయితే నేమి వంకలనుండి మట్టి తోలుకుంటుంటే ఆగ మేఘాల మీద అధికారులు వచ్చి వాహనాలను పట్టుకెళ్తారని కానీ అక్రమార్కులు 100 టిప్పర్ల ద్వారా గ్రాములు తరలిస్తున్న ఇసుక తరలిస్తున్న పట్టించుకోకపోవడం ఏమిటని మండల ప్రజలు ఆవేదన గ్రాములు ఇసుక తోలుతున్నారని ఎవరైనా అధికారులకు ఫోన్ ద్వారా తెలిపితే వారి పేర్లను అక్రమార్కులకు తెలియజేస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు ఉన్నాయి కాబట్టి అక్రమ గ్రాములు ఇసుక నియంత్రించకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంగటి గంగిరెడ్డి హెచ్చరించారు.

## గోపాలపట్నంలో తప్పిన పెను ప్రమాదం

**విశాఖపట్నం**



గోపాలపట్నంలో పెను ప్రమాదం తప్పింది. గోపాలపట్నం పోలీసు స్టేషన్ వెనుక రోడ్డులో ఒక ఇంట్లో మంటలు వ్యాపించాయి. దట్టమయిన పొగతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని కరెన్సీ నోట్లు,బంగారం కాలిపోయాయి. సమాచారంతో ఫైర్, గోపాలపట్నం పోలీసులు అప్రమత్తమయ్యారు. అతి కష్టంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటన సమయంలో ఆ ఇంట్లో ఒక మహిళ మాత్రమే ఉంది.

## తూర్పులో చంద్రబాబు పర్యటన

**పెద్దాపురం**

జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను నిర్వీర్యం చేయటం, ప్రతీకారేచ్ఛతో రగిలిపోవడం దాంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి జవహర్ విమర్శించారు.వైకాపా పాలనలో ఏ వర్గాలవారూ సంతోషంగా లేరని, విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. దళితుల 27 పథకాలను రద్దు చేసి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన పరిస్థితిలో జగన్ మోహన్‌రెడ్డి వైఫల్యాలు ఎండగట్టేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చంద్రబాబు పర్యటించనున్నారన్నారు. 15న జగ్గంపేట, 16న పెద్దాపురం, 17న అనపర్తి వస్తారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న మధ్యాహ్నం సామర్లకోటలో బయలుదేరి బిక్కవోలు, బలభద్రపురం మీదుగా చంద్రబాబు అనపర్తి చేరుకుని బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. మాజీ మంత్రులు జవహర్, చినరాజప్ప, పరిశీలకులు గంటా గౌతమ్, పరిచూరి కృష్ణ, రవి, స్థానిక నాయకులు ఏర్పాట్లు పరిశీలించి, చంద్రబాబు పర్యాటన ఖరారు చేశారు.

## దామోదర్ రావును వెంటనే అరెస్ట్ చేయాలి

**జగిత్యాల,**

నర్సింగపూర్ రైతు గడ్డం జలపతి రెడ్డి మృతికి కారణమైన న్యాయవాది దామోదర్ రావు ను వెంటనే అరెస్టు చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, జిల్లా ఇంచార్జీ మద్దెల నారాయణ జిల్లా ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ రైతు జలపతి రెడ్డి కుటుంబీకులను పరామర్శించిన అనంతరం ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బిఎస్పీ నేతలు జిల్లా ఎస్పీ భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పుప్పాల లింబాద్రి, నారాయణ లు మాట్లాడుతూ రైతు జలపతి రెడ్డి కుటుంబానికి బిఎస్పీ పార్టీ అండగా ఉంటుందని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రకటించారన్నారు. మృతుడు జలపతి రెడ్డి తన వీడియో కాల్ లో వకీల్ దామోదర్ రావు చేసిన అన్యాయం క్లుప్తంగా పేర్కొన్నారన్నారు. జలపతిరెడ్డి మృతికి కారణమైన దామోదర్ రావు ను వెంటనే అరెస్టు చేయాలని లేకుంటే బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు జలపతిరెడ్డి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు దేవిసింగ్ రాథోడ్, జిల్లా బివిఎఫ్ కన్వీనర్ తిరుపతి తోపాటు పలువురు ఉన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతానికి జరిగిన లాభం ఏంటో చెప్పాలి

**మంథని**



లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతానికి జరిగిన లాభం ఏంటో చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మహాదేవ్ పూర్ మండలం సూరం గ్రామంలో సునీల్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర 4వ రోజు కొనసాగింది. గ్రామం లో జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగతూ సునీల్ రెడ్డి ప్రచారం చేశారు. పలువురు యువకులను బీజేపీ పార్టీ లోకి ఆయన ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్ షో లో సునీల్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోడు భూముల సమస్యను కుర్చీ వేసుకొని మరి పరిష్కారిస్తా అన్న ముఖ్యమంత్రి కెసిఆర్ కి ఇంకా కుర్చీ దొరకడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏ ఒకరోజు పోరాటం చేయని నాయకులు ఈరోజు ఒకరు ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్ గా పదవులు అనుభవి స్తున్నారని విమర్శించారు. 12 సంవత్స రంలుగా ఈ ప్రాంతంలో మార్పు కోరకు పోరాడుతున్న, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమెరికా లో ఉన్నత ఉద్యోగంని సైతం వదులులకోని కొట్లాడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేస్తే నాకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని వాపోయారు. కెసిఆర్, అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు పట్టాలు ఇస్తా అన్న కెసిఆర్ ప్రభుత్వం ఎప్పటికి ఎంత మందికి పట్టాలు ఇచ్చిందో చెప్పాలన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది డబల్ ఇంజన్ సర్కార్ బీజేపీ సర్కార్ అని రాసి పెట్టుకొండని అన్నారు. ఈకార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ వెన్నం పల్లి పాపయ్య , మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ,వివిధ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కామోహన్ రావ్, మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి, కాటారం మండల ఇంచార్జ్ బండం వసంత రెడ్డి,యాత్ర సహా ప్రముఖ్ దుర్గం తిరుపతి మండల ప్రధాన కార్యదర్శులు సూరం మహేశ్, మంథని రాజేందర్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ,అభివృద్ధి పనులు చేపట్టాలి

**జగిత్యాల**



జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రం నుండి బీమారం మండల కేంద్రం వరకు తలపెట్టిన ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ, కొండాపూర్ గ్రామాల పరిధిలో బై పాస్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన పరిశీలన చేపట్టాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషాకు వినతి పత్రం అందజేశారు.మేడిపల్లి మండల కేంద్రం నుండి భీమారం మండల కేంద్రం వరకు సెంట్రల్ రోడ్డు ఫండ్ ద్వారా తలపెట్టిన ఆర్ అండ్ బీ విస్తరణ పనులు ప్రస్తుతము మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల పరిధిలో ప్రస్తుత ఆర్ అండ్ బీ కేవలం 20 వెడల్పుతో ఇరుకుగా ఉండుటతో, వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారుడంతో రహదారి ప్రయాణికులు అసౌకర్యానికి గురి కావటం, సాయంత్రం వేళల్లో వాహనాలు నిలిచిపోవుట తరుచు గమనిస్తున్నామన్నారు.ఈ పరిస్థితిలో ప్రస్తుతము తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు మేడిపల్లి, కొండాపూర్ గ్రామపరిధులకు బదులు ప్రత్యామ్నాయంగా బై పాస్ రోడ్డులు గ్రామ శివారు బయట నుండి పరిశీలిస్తే అవసరమయితే భూసేకరణకు ప్రస్తుతము మంజూరిలో ఉన్నటువంటి సీఆర్ఎఫ్ నిధులను కూడా వినియోగించుకొనే అవకాశముందన్నారు. కావున ఈ పరిస్థితిలో మేడిపల్లి నుండి ప్రతిపాదించబడుతున్న ఆర్ అండ్ బీ విస్తరణ భీమారం, గోవిందారం ద్వారా చందుర్తి మండల కేంద్రం నుండి వేములవాడ ద్వారా హైదరాబాద్ లింక్ రోడ్డు ద్వారా విస్తరింపచేయబడే అవకాశమున్నందున భవిష్యత్తు అవసరాల దృష్ట్యా, ముందస్తు ప్రణాళికగా, ప్రస్తుతము మేడిపల్లి మండల కేంద్రం నుండి బీమారం మండల కేంద్రం వరకు ప్రతిపాదింపబడుతున్న రోడ్డు విస్తరణ పనులు మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల పరిధిలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు, అవసరమైన పరిశీలన జరిపి, అవసరమయినచో సదరు ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల భూసేకరణకు కావలసిన నిధులను రోడ్డు నిర్మాణము కొరకు మంజూరి చేయబడిన నిధుల నుండి వినియోగించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

# అధ్యక్షా... టిఫిన్ ఎక్కడ చేయాలి

**హైదరాబాద్ :**



తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా ఆసక్తికర అంశం చోటు చేసుకుంది. పద్దులపై చర్చిస్తుండగా బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసెంబ్లీ భవనంలో తాము ఎదుర్కొంటున్న సమస్యను ప్రస్తావించారు. అసెంబ్లీకి వచ్చిన తమకు టిఫిన్ చేసేందుకు కూడా సదుపాయం కూడా లేదని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఎమ్మెల్యేకు ఇది అవమానకర అంశం అని అన్నారు. తాను ఉదయాన్నే వచ్చేటప్పుడు ఇంటి నుంచి అల్పాహారం తెచ్చుకున్నానని, కానీ తినేందుకు స్థలం లేదని చెప్పారు. పరిస్థితి గమనించిన కాంగ్రెస్ సభ్యుడు భట్టి విక్రమార్క తమ ఆఫీసులోకి తీసుకెళ్లారని చెప్పారు.ఈటల సమస్యను మంత్రి హరీశ్ రావు తప్పుబట్టారు. బడ్జెట్ గురించి చర్చలు చేస్తున్న సమయంలో ఇలాంటి ఫిర్యాదులు తప్పు అని అన్నారు. ఇవి స్పీకర్‌ను వ్యక్తిగతంగా కలిసి పరిష్కరించుకోవాల్సిన అంశాలని చెప్పారు. విపక్ష నేతలకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బడ్జెట్‌పై ప్రశ్నలు అడగాలని సూచించారు. అసెంబ్లీలో పెట్టుకున్న నిబంధన ప్రకారం కనీసం ఐదుగురు సభ్యులు ఉంటేనే కార్యాలయం కేటాయిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.దీనిపై మళ్లీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గతంలో జయప్రకాశ్ నారాయణ ఒక్కరే అయినా ఆయనకు గది ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సీపీఎం, సీపీఐ నుంచి ఒక్క సభ్యుడు ఉన్నా వారికి కూడా ఆఫీసు కేటాయించిన సంగతిని గుర్తు చేశారు. ముగ్గురు సభ్యులు ఉన్నా తమకు ఆఫీసు ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు. తమకు నేచురల్ కాల్ వచ్చే పరిస్థితిలో ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ఇది శాసనసభ్యులను అవమానపర్చడమే అని, ఇంత అన్యాయం ఉంటుందా అని అన్నారు.అనంతరం వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమస్యకు ఇది వేదిక కాదని చెప్పారు. నేచురల్ కాల్స్ వస్తే వెళ్లేందుకు అసెంబ్లీలో చాలా సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. స్పీకర్ ను కలిసి ఫిర్యాదు ఇస్తే, అసెంబ్లీ సాంప్రదాయాల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని, తమకు ఏం అభ్యంతరం లేదని అన్నారు.దీనిపై మళ్లీ ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఈ సమస్య గురించి స్పీకర్‌ను అరడజను సార్లు కలిశామని గుర్తించారు. బీఏసీ సమావేశంలోనూ ప్రస్తావించగా తిరస్కరించారని అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీనియర్ సభ్యుడైన ఈటల రాజేందర్ ఈ విషయాన్ని కావాలనే ఆన్ రికార్డ్ చేస్తున్నారని అన్నారు. సభ నియమాలు అన్నీ సభాపతి ఆధ్వర్యంలోనే ఉంటాయని, ఆయన్ను వ్యక్తిగతంగా కలవాలని సూచించారు. ఈ అంశాలను పదే పదే ప్రస్తావించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూస్తున్నారని అన్నారు.

# లోకేశ్ పాదయాత్రలో స్వల్ప ఉద్రిక్తత

**చిత్తూరు :**

టీడీపీ యువనేత నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లాలో 13వ రోజు కొనసాగుతుండగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. యువగళం పాదయాత్రలో భాగంగా.. నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. లోకేష్ పాదయాత్రలో భాగంగా ఎన్ఆర్ పేటలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అయితే లోకేష్ పాదయాత్రకు అనుమతి లేదంటూ పోలీసుల ఆంక్షలు విధించారు. లోకేష్ యాత్రలో బహిరంగంగా ప్రసంగించకూడదని ఆంక్షలు విధించారు. దాంతో ఎన్ఆర్ పేటలో పోలీసులు భారీగా మోహరించారు. పోలీసులతో టీడీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. దాంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల తీరుపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నారు. చిత్తూరు జిల్లా ఎన్ఆర్‌పేట ఎన్టీఆర్ కూడలిలో సభ నిర్వహణకు అనుమతి లేదంటూ.. నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకున్నారు. జీవో-1 ప్రకారం రోడ్లపై సమావేశానికి అనుమతి లేదని చెప్పడంతో టీడీపీ కేడర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిడ్డకు జన్మనిచ్చిన ట్రాన్స్ జెండర్ జంట

**తిరువనంతపురం:**

కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులం కాబోతున్నామని ప్రకటించిన కేరళకు చెందిన లింగమార్పిడి దంపతులు జహాద్, జియా పావల్ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కోయిక్కోడ్ మెడికల్ కాలేజీలో.. గర్భవతి అయిన జియా పావల్ శస్త్రచికిత్స ద్వారా డెలివరీ అయింది. పాప లింగం ఇంకా వెల్లడి కాలేదు. దేశంలోనే మూడో లింగానికి బిడ్డ జన్మించడం ఇదే తొలిసారి. జహాద్, జియా పావల్ అనే ట్రాన్స్‌జెండర్ దంపతులు కోయికోడ్ జిల్లా వాసులు. మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ఇతర లింగమార్పిడి కంటే భిన్నంగా ఉండాలనుకునే ఆమె ఒక బిడ్డను కనాలని ఆలోచించింది. లింగ పరివర్తన ప్రక్రియలో భాగంగా ఇద్దరూ హార్మోన్ థెరపీ చేయించుకున్నారు. ఇప్పుడు ఓ బిడ్డకు జన్మనిచ్చారు. సర్జికల్ డెలివరీ తర్వాత తల్లీ బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అయితే, జియా పావల్‌కు డెలివరీ డేట్ మార్చిలో ఇచ్చారు. కానీ వైద్య కారణాల వల్ల తనకు ముందుగానే సర్జరీ చేయాల్సి వచ్చిందని వైద్యులు వెల్లడించారు. ఇటీవలే లింగమార్పిడి జంట తల్లిదండ్రులం కాబోతున్నామంటూ బేబీ బంప్‌తో చేసిన ఫోటోషూట్ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.లింగమార్పిడి ద్వారా వీరు ఒక్కటయ్యారు. కేరళకు జియా పావల్ శరీర పరివర్తన పొంది స్త్రీగా మారింది. జహాద్ ఆడపిల్లగా పుట్టి మగవాడిగా మారిపోయాడు. ఆడ నుంచి మగగా మారే క్రమంలో గర్భాశయం, మరికొన్ని అవయవాలు తొలగించకపోవడంతో జహాద్ గర్భం దాల్చింది. జియా క్లాసికల్ డ్యాన్స్ టీచర్ కాగా, జహాద్ కోయికోడ్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో అకౌంటెంట్. ట్రాన్స్‌జెండర్లైనా అందరిలానే కూడా పిల్లల్ని కనాలని ఈ జంట కోరుకుంది. తన శరీరంలో గర్భసంచి ఇంకా ఉండడంతో.. ఐవీఎఫ్ విధానంతో గర్భం దాల్చాడు జహాద్.జిహాద్ గర్భవతి అని తెలియగానే ఇద్దరూ సంతోషించారు. జిహాద్ మొదటి మూడు నెలల్లో గొప్ప శారీరక మార్పు గమనించింది. వాంతులు అతనిని అతలాకుతలం చేశాయి. ఆ తర్వాత అతని ఆరోగ్యం మెరుగుపడింది. గర్భం దాల్చిన తర్వాత, జిహాద్ పనికి వెళ్లడం మానేశాడు. తన గురువు నడకవో ఓం స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌కి చెందిన డాక్టర్ హర్షన్ సెబాస్టియన్ ఆంథోని ఆధ్వర్యంలో వైద్యం సాగింది.. ప్రభుత్వం లేదా లింగమార్పిడి సంఘం తమకు సహాయం చేయాలని దంపతులు అభ్యర్థించారు.ఆదుకోవాలని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. తమ బిడ్డ పెద్దయ్యాక ఎదురయ్యే సమస్యల గురించి ఆందోళన లేదంటున్నారు. కానీ, తమ బిడ్డ తమను అర్థం చేసుకుంటాడని అంటున్నారు. అది మనతోనే ఉంటుందనే నమ్మకం ఉంది. మన బిడ్డ ఈ సమాజంలో ఉన్నతంగా బతకాలని ఆ దంపతుల కోరిక. ఇద్దరూ తల్లిదండ్రులు కాబోతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. బేబీ బంప్ ఫోటో షూట్ కూడా చేసి లీక్ చేశారు. ఆ ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి

## వైసీపీ నేతను సస్పెండ్ చేసిన అధిష్టా నం

**విశాఖపట్నం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడును అధిష్ఠానం సస్పెండ్ చేసింది.ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్రమశిక్షణ కమిటీ సిఫారసు మేరకు ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొంది.పెందుర్తికి చెందిన చినఅప్ప లనాయుడుకు స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్రాజ్తో విభేదాలు ఉన్నా యి. కార్పొరేషన్ ఎన్నికల్లో తన ఓట మికి ఎమ్మెల్యేనే కారణమని శరగడం భావించారు. దీంతో అప్పటినుంచి గొడవలు రచ్చకెక్కాయి. పెందుర్తిలో అభివృద్ధి కార్యక్రమాలకు శరగడం చినఅప్పలనాయుడును ఆహ్వానించ డం లేదని ఇటీవల ఆయన అనుచరు లు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్రాజ్ను అడ్డుకున్నారు.ఈ పరిణామాల నేప థ్యంలో శరగడం చినఅప్పలనాయు డును పార్టీ నుంచి అధిష్ఠానం సస్పెండ్ చెయ్యడం రాజకీయంగా కలకలం రేపింది..

## హజ్ హౌస్ ను పునరుద్ధరించండి

**కడప**

నగరంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షాహజాది ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, నగర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ శాలువా బొకేతో సన్మానించి ఆమెకు వినతిపత్రయం ఇచ్చిన అనంతరం సానపు రెడ్డి శివకోండా రెడ్డి మాట్లాడుతూమైనారిటీల పట్ల వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మైనార్టీల ఆస్తులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని మైనార్టీ ప్రజలకు సంబంధించిన ఆస్తులనే కబ్జాలకు గురి అవుతున్నాయని అందులో భాగంగా హజ్రత్ రఖీబ్ షావలి దర్గా ఆస్తులే ఒక ఉదాహరణ అని అంతేకాకుండా మైనారిటీల పట్ల ఎంతో ప్రేమ ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హజ్ యాత్ర చేసేందుకు హజ్ హౌస్ ను నిర్మిస్తే అది ఇప్పుడు ఈ వైసిపి జగన్ ప్రభుత్వంలో శిథిలావస్థలో చేరిందని హజ్ హౌస్ తిరిగి పునరుద్ధరించాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షాహజాది ని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య పార్లమెంట్ బీసీ సెల్ నాయకుడు నాదెండ్ల దస్తగిరి డివిజన్ ఇంచార్జ్ గౌస్ పీర్ ఖాజా పీర్ షబ్బీర్ తదితరులు ఉన్నారు

# “శివ వేద” తెలుగులో గ్రాండ్ రిలీజ్



కన్నడ చలనచిత్ర పరిశ్రమలో సూపర్ డూపర్ హిట్ గా నిలిచిన శివ రాజ్‌కుమార్ 125 వ చిత్రం శివ వేద. ఈ చిత్రం శివ రాజ్‌కుమార్ కి చాలా ప్రత్యేకమైన చిత్రం అని చెప్పవచ్చు. ఈ చిత్రాన్ని అతని భార్య గీతా శివ రాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ అయిన అతని హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడా రావడం విశేషం. ఇటీవలే కన్నడలో విడుదలై సంచలనం సృష్టించిన ఈ సినిమాను కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన మైన రెస్పాన్స్ వచ్చింది.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని తెలుగులో ఫిబ్రవరి 9 నా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్న సందర్బంగా చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిధిగా వచ్చి ఈ సినిమా బిగ్ టికెట్ ను లాంచ్ చేసి చిత్ర యూనిట్ ను బ్లెస్స్ చేశారు. అనంతరం

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. గీతా పిక్టర్స్, జీ స్టూడియో నిర్మాణం లో వస్తున్న “వేద” చిత్రం ట్రైలర్ చాలా బాగుంది. దర్శకుడు హర్ష ఇంతకుముందు శివరాజ్ ఫ్యామిలీ తో నాలుగు సినిమా తీశాడు. బజరంగి 1, 2,, పునీత్ తో అంజనీ పుత్ర, వంటి సినిమాలు తీసి మంచి పేరు తెచ్చుకొన్నాడు. ఇప్పుడు వస్తున్న ఈ వేద సినిమాను కూడ చాలా బాగా తీశాడు . అలాగే శివరాజ్ కుమార్ ఫ్యామిలీతో నాకు ఎప్పటినుండో అనుబంధం ఉంది. వీరు ముగ్గురు అన్నదమ్ములు శివరాజ్ కుమార్, రాఘవేంద్ర రాజ్ కుమార్, పునీత్ రాజ్ కుమార్.. పునీత్ ఎన్నో మంచి పనులు చేశాడు.పునీత్ శారీరకంగా మన మధ్య లేకపోయినా తను చేసిన పనులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుపుతాయు. వేద సినిమకు వచ్చే సరికి డైరెక్టర్ చాలా బాగా చూయించాడు. సినిమాటో గ్రాఫర్ విజువల్స్ బాగున్నాయి. ఒక సినిమాను హిట్ చేయాలన్నా , ఫట్ చేయాలన్నా, మ్యూజిక్ డైరెక్టర్ , ఎడిటర్ మరియు టెక్నిషియన్స్ చేతిలో ఉంటుంది. అయితే ఈ సినిమాలో మ్యూజిక్ అద్భుతంగా ఉంది. ఎడిటర్ చాలా బాగా చేశాడు. ఇందులో చాలా మంది సీనియర్ నటులు నటించారు. కన్నడలో విడుదలైన ఈ సినిమా అక్కడ సూపర్ హిట్ అయ్యింది. ఫిబ్రవరి 9న తెలుగులో వస్తున్న ఈ వేధ సినిమా పాన్ ఇండియా లెవల్ లో బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

చిత్ర హీరో శివ రాజ్ కుమార్ మాట్లాడుతూ... మా శివ వేధ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మా బ్రదర్ బాలకృష్ణ రావడం చాలా సంతోషంగా ఉంది. వారు తన 100 వ సినిమా శాతకర్ణి సినిమా లో ఒక సాంగ్ చేయమని అడిగారు చాలా సంతోషం వేసి చేయడం జరిగింది. అయితే తనతో .నాకు ఒక సాంగ్ కాదు ఫుల్ లెన్త్ కారెక్టర్ ఉన్న సినిమా చేయాలని ఉంది.ఆ సినిమా కొరకు వెయిట్ చేస్తున్నాను. బాలయ్య గారి ఫ్యామిలీ మా ఫ్యామిలీ అంటే ఎన్టీఆర్ రామారావు , నాగేశ్వరావు గారు శివాజీ గణేషన్, ఎంజీఆర్ ఇలా అందరూ బ్రదర్ లాగా ఉండే వాళ్ళు వారు ప్రతి సినిమాను వాళు షేర్ చేసుకునే వారు. సౌత్ ఇండియా సినిమా ఆలా అప్పటి నుండి చాలా ఫ్రెండ్లీ గా ఉంది. అలాగే నెక్స్ట్ టైం నుంచి నేను చేసే అన్ని సినిమా లను తెలుగులో పాటు అన్ని భాషల్లో రిలీజ్ చేస్తాము.నా భార్య గీతా శివరాజ్ కుమార్ నిర్మించిన ఈ సినిమా ఎంటర్టైన్మెంట్తో పాటు మంచి మెసేజ్ ఉంది.చూసిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఫీల్ అవుతారు. మంచి కథతో వస్తున్న ఈ సినిమా అన్ని ఈ సినిమా బాగా నచ్చుతుంది ఫిబ్రవరి 9న వస్తున్న ఈ సినిమాలో అందరూ కచ్చితంగా వస్తుంది

గీతా పిక్చర్స్ అధినేత గీత మాట్లాడుతూ. మా సినిమా ఫంక్షన్కి బాలయ్య రావడం చాలా సంతోషంగా ఉంది

మేము దుఃఖంలో ఉన్నప్పుడు బాలయ్య మాకు అండగా నిలబడ్డారు. అందుకు వారికి ధన్యవాదములు.మా శివ వేధ సినిమా కన్నడలో విడుదలై బిగ్ హిట్ అయింది.అక్కడ అంత హిట్ అయిందంటే దానికి దర్శకుడు హర్ష గారే కారణం. ఇందులో నటీ నటులు అందరూ చాలా బాగా నటించారు. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు వస్తున్న మా సినిమాలో కూడా సక్సెస్ అవుతుంది చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

చిత్ర దర్శకుడు హర్ష మాట్లాడుతూ.. నేను శివన్న, కి గీత కి ఫస్ట్ గా థాంక్స్ చెప్పాలి. వారి 125 వ సినిమాకు గీత ప్రొడక్షన్ నుంచి ఆఫర్ రావడం చాలా సంతోషంగా ఉంది.ఈ సినిమా ఇంత ఎమోషనల్ గా వచ్చిందంటే దానికి టీం, టెక్నీషియన్స్ స్టార్ క్యాస్ట్ ఇలా చాలామంది ఉన్నారు మీరందరూ హార్డ్ వర్క్ చేయడం వల్ల చాలా బాగా వచ్చింది. మా సినిమాను కృష్ణ గారు తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు చాలా సంతోషం గా ఉంది ఆయనకు మా ధన్యవాదాలు. మా శివ వేధ సినిమాలో ఎమోషనల్ డ్రామా, యాక్షన్,థ్రిల్లర్ గా కూడా ఉంటుంది ఈ సినిమా ప్రతి ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుంది.కర్ణాటకలో మా సినిమాలు ఎమోషనల్ హిట్ అవ్వడమే కాకుండా లేడీస్ అందరు కూడా చాలా ఇష్టపడ్డారు. ఇప్పుడు ఫిబ్రవరి 9న

తెలుగులో వస్తున్న ఈ సినిమాను కూడా బిగ్ హిట్ చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత యం వి ఆర్ క్రిష్ణ మాట్లాడుతూ..కన్నడలో సూపర్ హిట్ అయిన సినిమాను శివరాజ్ కుమార్ సహాయంతో జీ స్టూడియో వాళ్లని సంప్రదించి తెలుగు ప్రేక్షకులు అందించాలని ఈనెల 9న విడుదల చేయడానికి ప్లాన్ చేసాము. ఇప్పుడు వస్తున్న మా సినిమాను తెలుగు ప్రేక్షకులు అందరూ కూడా ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ గానవి మాట్లాడుతూ.. మా ఫంక్షన్ కు బాలయ్య గారు రావడం చాలా సంతోషంగా ఉంది. తెలుగులో ఇది నా మొదటి సినిమా.మా శివ వేద సినిమా ఇప్పుడు తెలుగులో రిలీజ్ అవుతుంది మీరందరూ తప్పకుండా చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఇలాంటి మంచి సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.

నటీనటులు: శివరాజ్ కుమార్ , ఘనవి లక్ష్మణ్




# వినరో భాగ్యము విష్ణు కథ” కాన్సెప్ట్ చాలా బాగుంది

**- సాయి ధరమ్ తేజ్**

నేను ఐదు సినిమాల్లో నేర్చుకున్నది “వినరో భాగ్యము విష్ణు కథ” సినిమాలో చేసాను – కిరణ్ అబ్బవరం

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతోన్న సినిమా ‘వినరో భాగ్యము విష్ణు కథ’. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ , 18 పేజెస్ లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్లో వస్తున్న సినిమా “వినరో భాగ్యము విష్ణు కథ”.

ఈ సినిమా నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేసాయి. ఈ తరుణంలో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా సుప్రీం హీరో సాయి ధరమ్ హాజయ్యారు.

మెగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ...

ఈ సినిమా నెంబర్ నైబర్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతుండంతో ఒక నైబర్ నెంబర్ కి కాల్ చేసి మాట్లాడారు. కిరణ్ అబ్బవరాన్ని స్టేజ్ మీదకి ఆహ్వానించి తనకు ఇష్టమైన పర్సన్ అని చెప్పుకొచ్చారు.

కాన్సెప్ట్ సినిమాలు ఆడుతున్నాయి అనే ఒక లైన్ ఉంటె ఈ సినిమా ఖచ్చితంగా ఆడుతుంది. సో ఎందుకంటే ఈ సినిమాలో మంచి కాన్సెప్ట్ ఉంది.

దర్శకుడు మురళి కిషోర్ మాట్లాడుతూ...

ఇది నెంబర్ నైబర్స్ కాన్సప్ట్ తో వస్తున్న సినిమా మాత్రమే.

దీని గురించి సినిమాలో మంచి చెడు ఉంటుంది. సో దయచేసి ఎవరికీ ప్రాంక్ కాల్స్ చెయ్యకండి. ఆ కాన్సప్ట్ ఎలా వచ్చింది అనేది తర్వాత రోజుల్లో చెబుతాను. ఇక్కడికి వచ్చిన వారందరికీ చాలా థాంక్యూ అండి. ఈ సినిమా మీకు ఖచ్చితంగా నచ్చుతుంది.

నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ....

ఈ కాన్సప్ట్ లో భాగంగా ఒక నైబర్ నంబర్ కాల్ చేసి మాట్లాడారు.

కిరణ్ ఎస్ ఆర్ కళ్యాణమండపం సినిమా చూసి ఒక సినిమా చెయ్యమని అడిగాను. ఈ సినిమాలో ఎక్కువ ఇన్వాల్ అవ్వకుండా వాళ్ళకే అప్పజెప్పేసాను. సినిమా చాలా బాగా వచ్చింది. కిరణ్ గారు, దర్శకుడు కిషోర్ గారు చాలా బాగా చేసారు. ఇక్కడికి వచ్చిన తేజు కి, హరీష్ శంకర్ కి, మారుతికి చాలా థాంక్యూ. తేజు నాకు ఒక బ్రదర్ లాంటివాడు, తన ఫస్ట్ సినిమాను చేయడం నా అదృష్టం. విరూపాక్ష సినిమా సినిమా అదిరిపోద్ది.

ఇక్కడ నాకు కావాల్సిన వాళ్ళు అంత ఇక్కడ ఉండటంతో గీతా ఆర్ట్స్ లో కూర్చున్న ఫీలింగ్ ఉంది.

దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ...

ఈ సినిమా టైటిల్ నాకు బాగా నచ్చింది. అచ్చమైన తెలుగు టైటిల్. ప్రతి ఇంట్లో ఒక హీరో ఉంటాడు, కానీ అందరి ఇంట్లో ఉండే స్టార్ కిరణ్ అబ్బవరం.గబ్బర్ సింగ్ అయ్యాక నాకు అడ్వాన్స్ ఇచ్చాడు బన్నీవాసు ఇప్పటివరకు నేను సినిమా చెయ్యలేదు. బెస్ట్ ఫిలిం అనుకున్నప్పుడే నువ్వే వస్తావ్ ఈ కాంపౌండ్ కి అని చెప్తాడు. మంచి సినిమాలు చెయ్యాలి, కాన్సెప్ట్ సినిమాలు చెయ్యాలి అని జీఏ పిక్చర్స్ నిర్మించారు. బన్నీవాసు నువ్వు నా ఫ్రెండ్ అవ్వడం నా అదృష్టం. అలానే అరవింద్ గారి ప్రొడ్యూసర్స్ సినిమాకి చాలా అవసరం. ఈ సినిమా కాన్సప్ట్ చాలా బాగుంది. మ్యూజిక్ చాలా బాగుంది. అన్నయ్య భాస్కర భట్ల మంచి లిరిక్స్ అందించాడు.

దర్శకుడు మారుతీ మాట్లాడుతూ...ఒక మంచి కాన్సప్ట్ ఉంటె గీతా ఆర్ట్స్ అంత త్వరగా డెసిషన్స్ తీసుకుంటుంది. వాసు ఇలా కాన్సప్ట్ సినిమాలు తియ్యడం చాలా హ్యాపీ గా ఉంది. పెద్ద సినిమాతో మొదలై ఇప్పుడు సినిమాలు చేస్తున్నాడు వాసు. కిరణ్ చాలా బాగా చేస్తున్నాడు. ఈ సినిమా కాన్సప్ట్ చాలా బాగుంది. ఆడియన్స్ ఈ సినిమా చూసి ఎంజాయ్ చెయ్యండి.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ....

కే విశ్వనాథ్ గారితో వాసవ సుహాస సాంగ్ లాంచ్ చేసాము అంటూ ఆయనను గుర్తుచేసుకున్నారు. గబ్బర్ సింగ్ సినిమా జ్ఞాపకాలను చెప్పుకొచ్చారు. మా టీం అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా ఖచ్చితంగా చాలా బాగుంటుంది. భాస్కర భట్ల గారికి, కళ్యాణ్ చక్రవర్తిగారికి, సాయి ధరమ్ తేజ్ అన్నకి చాలా థాంక్యూ.

నా ప్రతి సినిమాకి సాయి తేజ్ అన్న మంచి సపోర్ట్ ఇస్తారు.

మీరు ఇక్కడ ఉండటం చాలా సంతోషం అన్న. అలానే మీడియాకి చాలా థాంక్యూ అన్న నేను ఐదు సినిమాల్లో నేర్చుకున్నది ఈ సినిమాలో చేశాను. ఈ సినిమా గురించి నాకు ఎటువంటి భయం లేదు, ఈ సినిమా చాలామందికి రీచ్ అవ్వాలని కోరుకుంటున్నాను.

సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ...

అందరికి నమస్కారం అండి, ఈ సినిమా కాన్సప్ట్ చాలా బాగుంది.

బన్నీవాసు, అరవింద్ గారు నాకు మంచి సపోర్ట్ చేసారు. ఈ సినిమా టీం అందరికి చాలా థాంక్యూ, మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భారత్వాజ్ గారికి నేను చాలా పెద్ద ఫ్యాన్ అండి, ఈ సినిమాకి భాస్కర్ భట్ల గారు, కళ్యాణ్ చక్రవర్తి గారు మంచి సాహిత్యం అందించారు.

# మిస్టర్ ధర్మ మూవీ ట్రైలర్ ను రిలీజ్ చేసిన ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు బసిరెడ్డి



శ్రీ వెంకటేశ్వరస్వామి మూవీస్ పతాకంపై, ప్రదీప్ రాజ్ దర్శకత్వంలో, రమేష్ ఆర్.కె. నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ ధర్మ (బ్రదర్ ఆఫ్ యమ).ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ వేడుక ఫిలింఛాంబర్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు బసిరెడ్డి, ప్రముఖ రచయిత, దర్శకుడు వడ్డేపల్లి కృష్ణ, దర్శకుడు బాజ్జీ, నటుడు కోట శంకరరావు, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసిరెడ్డి మాట్లాడుతూ... బడ్జెట్ చిత్రాల నిర్మాతలు పడుతున్న బాధలను ప్రముఖ రచయిత, దర్శకుడు బాజ్జీ గారు చెప్పిన విషయాల పట్ల ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా నా వంతు కృషి చేస్తున్నాను. చిన్న నిర్మాతల సాదక బాధకాలను దృష్టిలో పెట్టుకొని చిన్న చిత్రాల రిలీజ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ద్వారా షేరింగ్ విధానంలో కొన్ని చిత్రాలను విడుదల చేయడం కూడా జరిగింది. అనుకోని కారణాల వలన ఈ కమిటీ కార్యక్రమాలు సజావుగా జరగడం లేదు. ఈ విషయం పై తగిన చర్య తీసుకుంటానని బసిరెడ్డి అన్నారు. మిస్టర్ ధర్మ బ్రదర్ ఆఫ్ యమ చిత్రం పోస్టర్ చూడగానే ప్రముఖ నటీనటులు నటించిన చిత్రంగా కనిపించింది. కమర్షియల్ అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ దర్శకుడు ప్రదీప్ రాజ్ చిత్రాన్ని తీసారనుకుంటున్నాను. దర్శక నిర్మాతల ప్రయత్నం సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950